
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

5

శనివారం 13 సెప్టెంబరు 2025





సీలింగ్ భూముల క్రమబద్ధీకరణ

143 మంది అనుభవదారులకు తీపికబురు

150 చదరపు గజాల లోపు అనుభవదారులకు డీ పట్టా ఉచితం


చార్జీలు చెల్లించుకుని పెండింగ్ పెట్టిన గత వైసీపీ ప్రభుత్వం

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీలింగ్ భూములు కొనుగోలు చేసి క్రయవిక్రయాలు చేసుకోలేక, బ్యాంకుల్లో రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. గత వైసీపీ ప్రభుత్వం ఆయా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి చార్జీలు చెల్లించుకుని పక్కన పెట్టేయగా కూటమి ప్రభుత్వం ఆ భూముల క్రమబద్ధీకరణకు ఆదేశాలు జారీ చేసింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లాలో 143 మంది అనుభవదారులకు డీ పట్టాలు /కన్వేయన్స్ డీడ్‌లు లభించనున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఆ భూములను బ్యాంకుల్లో మార్టుగేజ్ చేసి రుణాలు కూడా పొందవచ్చు. గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాల్లోనే సీలింగ్ భూములున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఫీజులు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని కలెక్టరేట్‌లోని రెవెన్యూ అధికారులు విజ్ఞప్తి చేశారు.

2008 నుంచి ప్రయత్నం..

సీలింగ్ భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ప్రప్రథమంగా 2008లో జీవో 747 జారీ చేసింది. ఆ తర్వాత జీవోలు 1480, 36, 84లను జారీ చేసింది. ప్రభుత్వం మారిన ప్రతీసారి కొన్ని మార్పులు చేర్పులు చేసి జీవో తీసుకురావడం, దానిని సరిగా అమలు చేయకపోవడంతో సీలింగ్ భూముల అనుభవదారులు ముందుకు రాని పరిస్థితి. చివరిసారిగా జీవో జారీ చేసినప్పుడు 150 చదరపు గజాల వరకు ఉచితంగా డీ పట్టా పంపిణీ చేస్తామని చెప్పింది. ఇందులో బీపీఎల్/ఏపీఎల్ అన్న వ్యత్యాసం ఏమీ ఉండదని కూడా స్పష్టం చేసింది. 150 నుంచి 300 చదరపు గజాల లోపు బేసిక్ విలువలో 15 శాతం, 300 నుంచి 500 చదరపు గజాలలోపు బేసిక్ విలువలో 30 శాతం, 500 చదరపు గజాల కంటే ఎక్కువ అయితే 100 శాతం బేసిక్ విలువ చెల్లించాలని నిబంధన విధించింది. అందరికి కన్వేయన్స్ డీడ్‌లు పంపిణీ చేసి వాటిపై హక్కులను 10 ఏళ్ల తర్వాత కల్పించనున్నట్లు ప్రకటించింది. దీంతో ఇప్పటికే ఫీజులు చెల్లించిన అనుభవదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





కొత్త కలెక్టర్‌కు.. సవాళ్ల స్వాగతం!

- రాజధాని జిల్లాలో ఎన్నెన్నో బాధ్యతలు
- పలు సంస్థలు, ప్రాజెక్టులకు భూసేకరణ కీలకం
- యంత్రాంగానికి సవాల్‌గా మారిన రేషన్ మాఫియా
- నేడు బాధ్యతలు స్వీకరించనున్న తమీమ్ అన్సారియా

జిల్లా పరిధిలోనే రాజధాని.. ఒకవైపు కీలక సమావేశాలు.. మరోవైపు అభివృద్ధి పనుల కొనసాగింపు.. రెవెన్యూ సమస్యలు.. వీటి బాధ్యత గుంటూరు జిల్లా కలెక్టర్‌దే. ఈ నేపథ్యంలో నూతన కలెక్టర్‌గా నియమితులైన తమీమ్ అన్సారియా శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో నూతన కలెక్టర్‌కు జిల్లాలో సవాళ్లు స్వాగతం పలకనున్నాయి. రాజధాని జిల్లా కావడం.. మంత్రి లోకేశ్ నియోజకవర్గం మంగళగిరి జిల్లాలోనే ఉండటంతో ఎన్నెన్నో కీలక ప్రాజెక్టులు మంజూరు అవుతున్నాయి. వీటికి భూముల సేకరించాల్సిన బాధ్యత కలెక్టర్ పైనే ఉంది. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని సవాళ్లను అధిగమించడంతో పాటు జిల్లా ప్రగతిపై తనదైన ముద్ర వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ప్రస్తుత కలెక్టర్ నాగలక్ష్మి శుక్రవారం సాయంత్రం గుంటూరు కలెక్టర్ బాధ్యతల నుంచి రిలీవింగ్ అయ్యారు.

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా నూతన కలెక్టర్‌గా తమీమ్ అన్సారియా శనివారం బాధ్యతలు స్వీకారానికి కలెక్టరేట్ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. జిల్లాకు సంబంధించిన సమగ్ర సమాచారంతో అధికారులు ఒక సవివర నివేదికను కూడా సిద్ధం చేస్తున్నారు. జిల్లా అమరావతి రాజధానిని కలిగి ఉండటంతో వీవీఐపీ రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయి. సీఎం, డిప్యూటీ సీఎం, గవర్నర్, కేంద్ర సహాయ మంత్రి తదితరుల కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ కారణంగా ప్రొటోకాల్ బాధ్యతలు చూసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆయా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు కూడా దగ్గరుండి చూసుకోవాల్సిన బాధ్యత కూడా కలెక్టర్‌పైనే ఉంది. ఈ కారణంగా జిల్లాలోని ఇతర ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించడం కష్టంగా మారుతోన్నది. రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టంగా చెబుతున్నది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ప్రతీ సోమవారం క్రమం తప్పకుండా పీజీఆర్ఎస్‌కు హాజరై అర్జీల స్వీకారానికే పరిమితం కాకుండా వాటిని క్వాలిటీగా పరిష్కరించినప్పుడే ప్రజల్లో సంతృప్తి శాతం పెరుగుతుంది.

- రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తోన్నందున ఇక్కడ పలు ప్రాజెక్టులు మంజూరు అవుతున్నాయి. ఇప్పటికే ఆత్మ కూరులో 78.01 ఎకరాల్లో గోల్డ్‌క్లస్టర్, చేనేత క్లస్టర్‌లు మంజూరయ్యాయి. మెప్మా స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ బజారు కేటాయించారు. వీటికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి.
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఎక్కువగా గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించారు. ఆయన కేంద్రంతో మాట్లాడి ఆర్‌వోబీలు, ఆర్‌యూబీలు మంజూరు చేయించారు. వాటిలో ఇప్పటివరకు శంకర్‌విలాస్ ఆర్‌వోబీ పనులు మాత్రమే ప్రారంభమయ్యాయి. నందివెలుగు ఆర్‌వోబీ పెండింగ్ వర్కు. (మిగతా 6వ పేజీలో)

- జిల్లాలో నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో ఉన్నారు. వారంతా ఉపాధిని కోరుకుంటున్నారు. గత 16 నెలల కాలంలో జిల్లాకు చెప్పుకోదగ్గ ఒక్క ఉపాధి కల్పన పరిశ్రమ కూడా మంజూరు కాలేదు. ఈ నేపథ్యంలో ఇక్కడి వనరులను వినియోగించుకునే పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఏర్పరిస్తే కొంతమందికైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

పెదరావూరు కాల్వకు గండి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పెదరావూరు వద్ద ప్రధాన కాల్వకు గండి పడి నీరు వృథాగా పోతోంది. ఎగువ నుంచి కృష్ణా జలాలు భారీగా ప్రకాశం బ్యారేజీకి చేరుతున్నాయి. దీంతో పశ్చిమ డివిజన్‌లోని అన్ని కాల్వలకు సామర్థ్యానికి మించి నీటిని విడుదల చేస్తున్నారు.



కాల్వకు గండి పడి వృథా అవుతున్న సాగునీరు

దీంతో బలహీనంగా కాల్వ కట్టలకు గండ్లు పడుతున్నాయి. సాగునీరు వృథాగా పోవడంతో దిగువ ప్రాంత భూములకు నీట్టి మట్టాలు అందడం లేదని రైతులు చెబుతున్నారు. పలుచోట్ల వ్యర్థాలు, గుర్రపు డెక్క, తూటికాడ నీటి ప్రవాహానికి ఇబ్బందిగా మారింది. గండ్లు పూడ్చించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

రాజధానిలో.. రుణఘోష



సీఎం ఆదేశించినా రైతులకు తప్పని తిప్పలు

- బుట్ట దాఖలవుతున్న లీడ్ బ్యాంకు ఆదేశాలు
- ప్రభుత్వ పట్టా చిత్తుకాగితమన్నట్లుగా బ్యాంకర్ల తీరు

షరతులతో తిప్పిపంపారు

నేను రాజధాని కోసం పది ఎకరాలు ఇచ్చాను. ప్రభుత్వం నాకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాటుపై రుణం ఇవ్వడంలేదు. వారం, పదిరోజుల క్రితం రెండు బ్యాంకులకు వెళ్లాను. రెండు చోట్లా రుణం ఇవ్వడానికి నిరాకరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేయాలి.



\- మాదల వెంకటేశ్వరరావు, నీరుకొండ

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

వైసీపీ హయాంలో పడిన రుణ కష్టాలు కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా కొనసాగుతున్నాయని రాజధాని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకర్ల తీరుపై గతంలో రైతులు తమ గోడును సీఎం చంద్రబాబు వద్ద వెళ్లబోసుకున్నారు. దీంతో సీఎం ఆదేశాలతో రిటర్నబుల్ ప్లాట్లపై రుణాలు ఇవ్వాలని గత నెలలో అన్ని బ్యాంకులకు లీడ్ బ్యాంకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రుణ కష్టాలు తీరాయని రాజధాని రైతులు భావించారు. లీడ్‌బ్యాంకు ఆదేశాల నేపథ్యంలో బ్యాంకులకు వెళ్లిన రైతులకు ఎప్పటిలాగే మళ్లీ అవమానం ఎదురైంది. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై రుణాలు ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకుల అధికారులు పాత సమాధానమే ఇచ్చారు. ఆ స్థలంలో ఏదైనా నిర్మాణం ఉంటే ఇస్తాం తప్ప, ఖాళీ స్థలంపై ఇవ్వమని కొందరు, ఆదాయపన్ను చెల్లింపు పత్రాలు సమర్పించాలని మరికొందరు షరతులు పెట్టారు. రుణాలు ఇవ్వాలన్న ఆదేశాలు జారీ చేసిన లీడ్ బ్యాంకుకు సంబంధించిన బ్రాంచీలు సైతం రుణాలు ఇచ్చేందుకు నిరాకరించడం విశేషం. రైతుల రిటర్నబుల్ ప్లాట్లపై రుణాలు ఇవ్వాలని జూలై 25న బ్యాంకర్ల సబ్ కమిటీ సమావేశంలోనూ తీర్మానించారు. ఆ తీర్మానం ఆధారంగా లీడ్‌బ్యాంకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ రైతులకు రుణ కష్టాలు తప్పడంలేదు.

అప్పుల భారం..

రాజధాని కోసం భూములు ఇచ్చినవారిలో ఎకరాలోపు 20,490 మంది, ఒకటి నుంచి రెండెకరాలలోపు ఉన్న సన్నకారు రైతులు 5 వేల మంది ఉన్నారు. గత ఐదేళ్ల (మిగతా 6వ పేజీలో)

- కురగల్లుకు చెందిన ఓ రైతు నిడమర్రులోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకుకు రుణం కోసం వెళ్లారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై రుణం ఇవ్వడం కుదరదన్నారు.
- నీరుకొండకు చెందిన ఓ రైతు ఇటీవల మంగళగిరిలోని యూనియన్ బ్యాంకుకు రుణం కోసం వెళ్లి రిటర్నబుల్ ప్లాట్లపై రుణం కోరారు. బ్యాంకు అధికారులు కుదరదు పొమ్మన్నారు. సీఎం చెప్పారుగా అని అన్నా ప్రయోజనం లేకపోయింది.

రాజధానిలో రైతుల రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి బ్యాంకుల తీరుకు ఈ ఘటనలు మచ్చుతునకలు. ఇలాంటి ఘటనలు రాజధానిలో నిత్యకృత్యంగా ఉన్నాయి. సాక్షాత్తూ సీఎం చంద్రబాబు ఆదేశించినా, జిల్లా లీడ్ బ్యాంకు సూచించినా.. రాజధాని రైతులకు రుణఘోష తప్పడం లేదు.



ఇళ్లపై విస్తరిస్తున్న సోలార్ పలకలు..

- సూర్యఘర్ పథకంపై ప్రజల ఆసక్తి
- వేమూరులో 312 మంది రాయితీ వినియోగం
- యాప్ ద్వారా దరఖాస్తులు
- అదాని కంపెనీ ఆటోమెటిక్ మీటర్లు

కేంద్ర పథకం..వితంతువులకు ఆర్థిక సాయం

- దరఖాస్తు చేసుకుంటే రూ.20 వేలు
- 18-59 మధ్య వయస్సు వారు అర్హులు
- 2017 ఏప్రిల్ 12 తర్వాత భర్త మరణించిన వారికి అవకాశం

తురకపాలెం మరణాలపై వారంలో నివేదిక అందజేయాలి

- అధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశం
- 109 బ్లడ్ కల్చర్ రిపోర్టుల్లో 4 శాతం మెలియోడోసిస్ కేసులు
- రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష

ఏడు రోజుల్లో.. జ్యోతిర్లింగ సహిత దక్షిణ యాత్ర

8

అక్రమ లేఅవుట్‌తో అవస్థలు

చుట్టూ ప్రహరీతో పంట పొలాలు ముంపు ● తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్ రైతుల పాలిట శాపంలా మారింది. మేజర్ గ్రామ పంచాయతీ అయిన ప్రత్తిపాడులో తూర్పుపాలెం వెళ్లే రహదారిలో కొత్తగా ఓ వెంచర్ వేశారు. ఈ వెంచర్‌కు చుట్టూ రైతుల పొలాలు ఉన్నాయి. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు పొలాల్లో నిలిచిన నీరు బయటకు పోకుండా లేఅవుట్ చుట్టూ ప్రహరీ నిర్మించారు. అంతేకాకుండా ప్రత్తిపాడు నుంచి వచ్చే మురుగు నీటి ప్రధాన కాల్వపై రెండు చిన్నపాటి తూములు ఏర్పాటు చేశారు. దీంతో వర్షాల సమయంలో నీరు పొలాలను ముంచేస్తోంది. రోజుల తరబడి పొలాల్లో నీరు ఉండటంతో రైతులు అల్లాడిపోతున్నారు. ప్రత్తిపాడు నుంచి వచ్చే నీరు ఈ లేఅవుట్ ప్రాంతంలోని చిన్నపాటి తూముల నుంచి ప్రవహించక సమీప ప్రాంతాలను ముంచేస్తోంది. రెండు, మూడు నెలల నుంచి కురుస్తున్న వర్షాలతో ఈ ప్రాంతంలోని పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రెండు నెలల క్రితం ఫిర్యాదుల దినంలో రైతులు ఫిర్యాదులు కూడా చేశారు. కాని ఇంత వరకు అక్రమ లేఅవుట్‌పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ, రెవెన్యూ అధికారులు అక్రమ లేవుట్ గురించి పట్టించుకోవడంపై రైతులు విమర్శలు చేస్తున్నారు.



తూర్పుపాలెం రోడ్డు వెంట వేసిన అనధికార లేఅవుట్ చుట్టూ కట్టిన ప్రహరి

వాన నీటిని పట్టేద్దాం

- వర్షపు నీటి సంరక్షణకు చర్యలు
- భూగర్భ జల మట్టాలు పెంపునకు చర్యలు
- చెరువులు, కుంటలు నింపడంపై కార్యాచరణ
- గుంటూరు , బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 2,500 పంట కుంటలు



(తెనాలి, ఆంధ్రజ్యోతి)

వానొస్తే వరద. చినుకు పడకపోతే చింత. ఇదీ జిల్లాలో పరిస్థితి. జిల్లా పరిధిలో కృష్ణానది పారుతున్నా అటు సాగునీరు, ఇటు తాగునీటికి ఇబ్బందులు నెలకొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో భవిష్యత్తు నీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలంటే వర్షపు నీటిని ఒడిసిపట్టి జాగ్రత్త చేసుకునే దిశగా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. గ్రామాల వారీగా భూగర్భ జలాల లభ్యతపై క్షేత్ర స్థాయిలో కచ్చితత్వంతో కూడిన పరిశీలనకు శ్రీకారం చుట్టింది. ఇష్టారీతిన ఇసుక తవ్వకాల వల్ల కూడా భూగర్భ జలమట్టాలలో తగ్గుదల నమోదవుతుందని, దాని ఫలితమే కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో తీసికట్టుగా నీటిమట్టాలు నమోదవుతున్నట్లు అధికారులు గుర్తించి నివారణ చర్యలపై దృష్టి సారించారు. గుంటూరు జిల్లాలో 5 మీటర్లు, పల్నాడు జిల్లాలో ప్రమాదకర స్థాయిలో 10.50 మీటర్ల వరక భూగర్భ జలాల నీటి మట్టం ఉన్నట్లు సర్వేలో తేలింది. బాపట్ల జిల్లాలో భూగర్భ జలాల లభ్యత 3.88 మీటర్ల పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ పరిస్థితుల్లో ఆయా జిల్లాల పరిధిలో మరీ తీసికట్టుగా భూగర్భ జలాలు ఉన్న గ్రామాలను గుర్తించి ఎక్కడికక్కడ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వం జిల్లా అధికారులను ఆదేశించింది. భూగర్భ జలాల పెంపుపై గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం ఒక్క ఇంకుడుగుంత కూడా నిర్మించలేదు. ఈ పరిస్థితుల్లో మెట్ట ప్రాంత రైతులు సమృద్ధిగా నీటి లభ్యత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ పరిస్థితి ఉండకూడదనే భూగర్భ జలాల పెంపుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది.

సాగునీటి సంఘాలకూ భాగస్వామ్యం

ఆయకట్టు రైతుల ప్రయోజనాలు కాపాడడంతో పాటు కాల్వల నిర్వహణను సమర్థంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఇటీవలే సాగునీటి సంఘాలను కొలువుదీర్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వర్షపు నీటిని ఒడిసిపట్టడంతో పాటు, వృథాగా సముద్రంలో కలిసిపోయే నీటిని వివిధ మార్గాల ద్వారా సంరక్షించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ ప్రక్రియలో సాగునీటి సంఘాలకు భాగస్వామ్యం కల్పించనుంది. జలవనరులశాఖ, వ్యవసాయం, రెవెన్యూతో పాటు డ్వామా విభాగంతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికలు పక్కాగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యతను భూగర్భ జలవనరులశాఖకు ప్రభుత్వం అప్పగించింది. బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల పరిధిలో కొత్తగా దాదాపు 2,500 వరకు పంట కుంటలను తవ్వడంతో పాటు ఇంకుడు గుంతలు తవ్వడాన్ని కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టేలా అధికారులు కార్యాచరణ రూపొందించి అడుగులు వేస్తున్నారు.

ప్రత్యేక ప్రణాళిక

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో గ్రామస్థాయిలో భూగర్భ జల మట్టాలపై ప్రభుత్వం సర్వే చేసింది. బాపట్ల జిల్లాలో భూగర్భ జలాల లభ్యత 3.88 మీటర్ల పరిధిలో నీటిమట్టం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గుంటూరు జిల్లాలో 5 మీటర్లు, పల్నాడు జిల్లాలో ప్రమాదకరస్థాయిలో 10.50 మీటర్ల వరకు భూగర్భ జలాల నీటి మట్టం ఉన్నట్లు సర్వేలో తేలింది. జిల్లా పరిధిలోని 8 గ్రామాల్లో నీటి మట్టం పెంచాల్సిన ఆవశ్యకత ఉన్నట్లు యంత్రాంగం తేల్చింది. ఆయా జిల్లాల పరిధిలో మరీ తీసికట్టుగా భూగర్భ జలాలు ఉన్న గ్రామాలను గుర్తించి తొలి దశలో భాగంగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

పశువులను ఢీకొన్న రాయగడ ఎక్స్‌ప్రెస్

● మార్గ మధ్యలో నిలిపేసిన ఫలక్‌నుమా రైలు

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం వేకువజామున పశువులను ఢీ కొని మొరాయించింది. మంగళగిరి - నంబూరు సెక్షన్‌లో ఈ ఘటన జరిగింది. దీంతో లోకో స్వల్పంగా మరమ్మతులకు గురికాగా అధికారులు తాత్కాలిక రిపేర్లు నిర్వహించి పంపించారు. సుమారు గంట పాటు రైలు నిలిచిపోయింది. హౌరా నుంచి వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌ని 50 నిమిషాల పాటు మంగళగిరి వద్ద నిలిపేయాల్సి వచ్చింది.

కొనసాగుతున్న ఉపాధ్యాయుల నిరసన

● తహసీల్దారు కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేత



పశ్చిమ తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

గుంటూరు (విద్య) సెప్టెంబర్ 12(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యా యులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకా యిల విడుదల కోరుతూ ఏపీటీఎఫ్ తలపెట్టిన నిరస న కొనసాగుతోంది. శుక్రవా రం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తహసీల్దారు కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శన చేసి తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా ఏపీటీఎఫ్ సంఘంతో చర్చలు జరిపి పెండింగ్ ఆర్థిక బకాయిలు విడుదల పై రోడ్ మ్యాప్ షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా శాఖ కార్యదర్శి సత్యనారాయణమూర్తి, పి.శివరామకృష్ణ, మునినాయిక్, చంద్రశేఖర్, అంకారావు,వేణుగోపాలరావు, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ప్రాంగణ ఎంపికలు



ప్రతిభ నిర్ధారణ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

ఏఎన్‌యూ సెప్టెంబర్, 12(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని ఎమ్మెస్సీ (బయోటెక్నాలజీ, మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ)విద్యార్థులకు శుక్రవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌లో డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ సంస్థ నిర్వాహకులు ఆన్‌లైన్ ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఇంజనీరింగ్, సైన్స్ కళాశాలల ప్రాంగణ నియామకాల అధికారులు డాక్టర్ తౌసిఫ్ అహమ్మద్, డాక్టర్ సూర్య కామేశ్వరి విద్యార్థులను సమన్వయపరిచారు. డాక్టర్ రెడ్డీస్ హెచ్‌ఆర్ వైష్ణవి, గ్రేస్ ఆమోర్ నిర్వహించిన ఇంటర్వ్యూకు 62 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంపిక చేసిన విద్యార్థులకు ఈ నెల 16, 17 తేదీల్లో ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు.

దమ్ముంటే చర్చకు రా.. పిన్నెల్లి!

● నీ తండ్రి ఎరువుల కుంభకోణంపై చర్చకు సిద్ధమా..?

● త్వరలో వరికపూడిశెల నిర్మాణానికి శంకుస్థాపన

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దమ్ముంటే చర్చకు రావాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం పట్టణంలోని కేసీపీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఉందని కృత్రిమ పోరాటం చేస్తూ వైసీపీ రైతులను తప్పుదోవ పట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని సొసైటీలు, మార్కెట్ యార్డు, మార్క్‌ఫెడ్, గ్రోమోరు సెంటర్లలో వందల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మించకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న పిన్నెల్లి నేడు రైతుల కోసం మొసలి కన్నీరు కార్చడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థంగా అమలు చేసి రైతు బాంధవునిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని తెలిపారు.

ఎరువుల కుంభకోణంపై చర్చకు సిద్ధమా..?

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని పిన్నెల్లి తండ్రి వెంకటేశ్వరరెడ్డి, పిన్నెల్లి హనిమిరెడ్డి పాల్పడ్డ ఎరువుల కుంభకోణం, యూరియా కుంభకోణంపై చర్చకు సిద్ధమా అంటూ ఎమ్మెల్యే జూలకంటి నిలదీశారు. వేల మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులు బ్లాక్ మార్కెట్ మార్కెట్‌లో అమ్ముకున్న లెక్కలు అవినీతిపై త్వరలో ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి తన హయాంలో రైతులను అన్ని విధాలుగా నాశనం చేసి ఇప్పుడు కృత్రిమ పోరాటాలు చేస్తున్నారని ఆరోపించారు. మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలంలో వరికపూడిశెల ప్రాజెక్ట్ లిఫ్ట్ నిర్మాణ పనులకు వచ్చే అసెంబ్లీ సమావేశాలు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని, శంకుస్థాపన తేదీని కూడా ప్రకటిస్తామని ఎమ్మెల్యే జూలకంటి ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఆశయ సాధన కోసం తీవ్రంగా శ్రమించిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్ పర్సన్ మల్లీశ్వరి మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి, కృష్ణవేణి, మంజుల పెద్ద అంజి, గోగుల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

ఎడ్ సెట్, లా సెట్ ప్రత్యేక కేటగిరి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ఏఎన్‌యూ, సెప్టెంబర్ 12(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఎడ్ సెట్-2025), లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఏపీ లా సెట్-2025)కు దరఖాస్తు చేసుకున్న ప్రత్యేక కేటగిరి అభ్యర్థులకు ఏఎన్‌యూలోని ఆన్‌లైన్ కౌన్సిలింగ్ కేంద్రంలో శుక్రవారం విద్యార్హత సర్టిఫికెట్లు పరిశీలన చేసినట్లు కేంద్రం సమన్వయకర్త ఆచార్య పి.బ్రహ్మాజీరావు, ఎడ్ సెట్ కన్వీనర్ ఆచార్య స్వామి, లా సెట్ కన్వీనర్ ఆచార్య సీతాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్ సెట్‌కు సంబంధించి ఎన్‌సీసీ కేటగిరి నుంచి 27, క్యాప్ నుంచి ఐదుగురు, క్రీడల నుంచి ఐదుగురు, లా సెట్‌కు ఎన్‌సీసీ నుంచి 158, క్యాప్ నుంచి 10, క్రీడల నుంచి 34 మంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరి నుంచి ముగ్గురు అభ్యర్థులు హాజరయ్యారని చెప్పారు. పీహెచ్ కేటగిరి అభ్యర్థులకు తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

విశ్రాంత ఉద్యోగికి నగదు వితరణ

ఏఎన్‌యూ స్వర్ణోత్సవాల సందర్భంగా వర్సిటీలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన ఒగ్గు నాగేశ్వరరావుకు రూ. 50 వేల చెక్కును వీసీ ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె. రత్న షీలామణి అందజేశారు. నాగేశ్వరరావు ప్రస్తుతం పెన్షనర్ల సంఘం కోశాధికారిగా ఉన్నారు. పెన్షనర్ల సంఘం, సహచర ఉద్యోగులు వితరణ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నాగేశ్వరరావుకు నగదు చెక్కు అందజేస్తున్న వీసీ, రెక్టార్

పీజీ రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

వర్సిటీ పరిధిలో జూలైలో జరిగిన పీజీ కోర్సుల రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాదరావు శుక్రవారం విడుదల చేశారు. ఎంఎస్సీ బయోటెక్నాలజీలో నూరుశాతం, సాయిల్ సైన్స్ అండ్ అగ్రి కల్చరల్ కెమిస్ట్రీలో 12, సైకాలజీలో 21, ఫోరెన్సిక్ సైన్సెస్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. రీవాల్యూయేషన్‌కు ఈ నెల 22లోగా పేపరుకు రూ.1,860 చెల్లించి పరీక్షల కోఆర్డినేటర్‌కు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష ఫలితాలు ఏఎన్‌యూ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

అమరావతిలో పర్యావరణ, సామాజిక రక్షణపై సంతృప్తి

● ముగిసిన వరల్డ్ బ్యాంకు, ఏడీబీ బృందం పర్యటన

తుళ్లూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : అమరావతిలో పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాలపై వరల్డ్ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుల బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. రెండు రోజుల పాటు ఈ బృందం అమరావతిలో చేపట్టిన పర్యటన శుక్రవారంతో ముగిసింది. అమరావతిలో నిర్మాణ పనులు చేపట్టిన ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీల ప్రతినిధులు తమ క్యాంపు సైట్‌లలో అమలు చేస్తున్న పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాలను, కార్మికుల భద్రత విధానాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం తుళ్ళూరులోని హెచ్‌ఎస్‌ఆర్ కల్యాణ వేదికలో జరిగింది. ఈ సందర్భంగా బృందం పలు సూచనలు చేసింది. అమరావతిలో లింగ వివక్షకు, బాల కార్మికులకు తావులేకుండా.. సీఆర్డీఏ అధికారుల సూచనల మేరకు నిర్మాణ పనులు చేపట్టినట్లు గుత్తేదారు సంస్థల ప్రతినిధులు వివరించారు. తుళ్ళూరులోని సీఆర్డీఏ కార్యాలయంలో అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులో విజయవంతంగా అమలు చేసిన భూ సమీకరణ విధానం(ల్యాండు పూలింగ్), అలాగే నెగోషియేటెడ్ సెటిల్ మెంట్ పాలసీ భూ సేకరణ(ఎల్‌పి)విధానాల గురించి.. సీఆర్డీఏ అధికారులు బృందానికి వివరించారు. రాజధాని అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన సోషల్ ఆడిట్ ప్రక్రియ, సిటిజన్ అడ్వైజరీ గ్రూప్ నుంచి వచ్చిన సలహాలను వివరించారు. రాజధాని రైతులు, రైతు కూలీల సమస్యలను పరిష్కరించేందుకు అర్జీలు స్వీకరించి ఆయా అర్జీల పరిష్కారానికి సమగ్రంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం గురించి తెలియజేయగా.. బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.



బృంద సభ్యులకు అమరావతిలో తీసుకుంటున్న రక్షణ చర్యలను వివరిస్తున్న గుత్తేదారు సంస్థల ప్రతినిధులు

నిధి భవన్‌లో కాంట్రాక్టర్ల నిరసన

మంగళగిరి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (సబ్కా) ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి ఆటోనగర్‌లోని నిధి భవన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 200 మంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం సమస్యలపై నిధి భవన్ సీఈవో గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. విజయ్‌కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లు పది రోజుల వరకు మాత్రమే బిల్లులు పోర్టల్‌మో నమోదు చేస్తారనే అపోహలో ఉన్నారని, అది నిజం కాదన్నారు. 30 రోజుల వరకు పోర్టల్స్‌లో బిల్లులు నమోదు చేస్తామని అధికారులు చెప్పారని, ఈ విషయాన్ని కాంట్రాక్టర్లందరూ గమనించాలని సూచించారు. నిధి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలను సరిచేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో బిల్లులు రాక దాదాపు 40 మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా పరిస్థితిలో మార్పు రాలేదని తెలిపారు. మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను సీఎఫ్‌ఎంఎస్ నుంచి డీలింక్ చేసి నిధి పోర్టల్‌లో ఉంచడంతో కాంట్రాక్టర్ల కష్టాలు రెట్టింపు అయ్యాయని చెప్పారు. మునిసిపాలిటీల్లో అధికారులు పీవో విధానం పాటించకుండా బిల్లులు అప్‌లోడ్ చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సహాయ కార్యదర్శి కొండా రమేష్, కోశాధికారి అప్పారావు, వివిధ జిల్లాల అధ్యక్షులు కే.వెంకట్రావు, మండవ సాయి, రాంబాబు, శాంతారావు పాల్గొన్నారు.



నిధి భవన్‌లో బైఠాయించిన కాంట్రాక్టర్లు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	135, 145, 155
చికెన్ విత్ స్కిన్(కిలో)	260.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	270.00

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ

ఏపీ అధ్యక్షుడిగా భగవన్నారాయణ



దేవతి భగవన్నారాయణ

మంగళగిరి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఏపీ అధ్యక్షుడిగా మంగళగిరికి చెందిన దేవతి భగవన్నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు మద్రాసులోని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ముఖ్య కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో దేవతి భగవన్నారాయణను నియమిస్తూ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ నియామక పత్రాన్ని అందజేశారు. మహాసభ కన్వీనర్ యెల్లూరు లక్ష్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుధాకర్ తదితరులు భగవన్నారాయణకు అభినందనలు తెలిపారు. భగవన్నారాయణ నియామకం పట్ల మంగళగిరికి చెందిన పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

31,890 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 31,890 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 36,734 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 6,208 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9800	12500
334	10000	14500	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	13500	334	10500	14400
273	10500	13500	నెంబరు. 5	10000	13600
341	10000	15000	273	---	---
4884	----	---	341	11000	15600
సూపర్ 10	---	----	4884	10000	14200
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15000	తేజ	10000	15000
షార్క్-1	-----	---	బ్యాడిగి	10000	16200
బ్యాడిగి	10000	16000	దేవనూరు డీలక్స్	10500	14500
దేవనూరు డీలక్స్	10000	14000	తాలుకాయలు	5000	7700

తండ్రికి తీసిపోని ..

లోకేశ్ పనితీరు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): నేపాల్ హింసాకాండలో చిక్కుకున్న తెలుగువారిని కాపాడటంలో యువ నేత, మంత్రి నారా లోకేశ్ చూపిన చొరవ, ముందు చూపుతో ఆయన వ్యవహరించిన తీరు నిజమైన నాయకత్వ లక్షణానికి ప్రతీక అని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు ఉత్తరాఖండ్‌లో చిక్కుకున్న తెలుగువారిని రాష్ట్రానికి తరలించే వరకు అవిశ్రాంతంగా పనిచేశారని గుర్తుచేశారు. చంద్రబాబు మార్గదర్శకత్వంలో అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న లోకేశ్ పనితీరు, పట్టుదలలో తండ్రికి తీసిపోనని నిరూపించుకున్నారని పేర్కొన్నారు. 200 పైగా తెలుగు వారితో నేరుగా మాట్లాడి, వారికి లోకేశ్ ధైర్యాన్నిచ్చారని తెలిపారు. తెలుగు వారిని సురక్షితంగా స్వస్థలాలకు తరలించడంలో లోకేశ్ నిజంగా విజయం సాధించారని ప్రశంసించారు.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారం.. వ్యక్తి అరెస్టు

దాచేపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల గురించి తప్పుడు పోస్టులను పెట్టిన వ్యక్తిపై కళాశాల ప్రిన్సిపల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సోషల్ మీడియా నిర్వాహకుడిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. దాచేపల్లిలోని బాలుర హాస్టల్‌లో తోటి విద్యార్థిపై స్నేహితులు తీవ్రంగా దాడి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనపై వినుకొండకు చెందిన అబ్బూరి శ్రీనివాసరావు అనే సోషల్ మీడియా నిర్వాహకుడు దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఘటన జరిగినట్టు ప్రచారం చేశారు. తమకు సంబంధంలేని విషయాలపై తప్పుడు ప్రచారం చేశారని కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖరరావు ఫిర్యాదు చేశారు. సీఐ భాస్కరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యేకం..ఆ అధికారి తీరు!

● ఎమ్మెల్యేకు ఫిర్యాదు

రాజుపాలెం,సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి తీరుపై స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీవల్లి, తల్లిదండ్రులు, టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. విద్యార్థులతో పాఠశాల ప్రత్యేక అధికారి జ్యోతిర్మయి వ్యవహరిస్తున్న విధానం సరిగా లేదని ఆరోపిస్తున్నారు. విద్యార్థినులను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, కులమత బేధాలు చూపిస్తున్నారని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా హిందువుల పండగలకు సెలవులు ఉన్నా.. ఇళ్లకు విద్యార్థినులను పంపించడం లేదని ఆరోపించారు. వినాయక చవితికి పిల్లలను పంపమని పాఠశాల గేటు వద్దకు చేరిన తల్లిదండ్రులను, చైర్మన్‌ను వర్షం పడుతున్నా.. కనీసం గేటు తీయించలేదని పేర్కొన్నారు. పాఠశాలలో మరమ్మతులు జరిపి చైర్మన్‌కు తెలియకుండా ఎక్కువ మొత్తంలో డబ్బులు డ్రా చేస్తున్నారని ఆరోపించారు. భోజనంలో కూడా ఇద్దరికి కలిపి ఒక కోడిగుడ్డు వేస్తున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.

ఆటో డ్రైవర్‌కు 16 నెలల జైలు

అమరావతి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి మృతికి కారణమైన ఆటో డ్రైవర్‌కు సత్తెనపల్లి రెండవ అదనపు కోర్టు జడ్జి జె.సుజిన్ కుమార్ మూడు సెక్షన్‌లకు సంబంధించి శుక్రవారం 16 నెలల జైలు, రూ.11వేల అపరాధ రుసుం విధించారని అమరావతి ఎస్‌హెచ్‌ఓ అచ్చియ్య తెలిపారు. మండల పరిధిలోని మల్లాది వద్ద 2017లో జూపూడి నుంచి మల్లాది వైపు ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్తుండగా వెనుక నుంచి రుద్రమాల జేసు తన ఆటోతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో జెట్టి నాగేంద్రం, మెరుగుమల చెన్నమ్మ మృతి చెందారు. అప్పటి ఎస్‌ఐ బి.నరసింహారావు కేసు నమోదు చేశారు. బాధితుల తరుపున ఏపీపీ ప్రసాద్ నాయక్ వాదనలు వినిపించారు.

స్కూల్ బస్సు ఢీకొని న్యాయవాది మృతి



బైక్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ స్కూల్ బస్సు, మృతుడు జనార్ధనరావు

బాపట్ల, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): బాపట్ల పట్టణంలోని రైల్వేస్టేషన్ ఎదురు వన్ వే రోడ్డుపై శుక్రవారం ఉదయం ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు బైకును ఢీకొట్టింది. బైక్‌పై వెళ్తున్న హైకోర్టు న్యాయవాది సి.హెచ్.జనార్ధనరావుకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం ఆయన మృతి చెందారు. రోడ్లపై వాహనాలు విచ్చలవిడిగా నడపటం వల్ల ఈ విధంగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. నియంత్రణకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కొత్త కలెక్టర్‌కు.. సవాళ్ల స్వాగతం

(5వ పేజీ తరువాయి)

సంజీవయ్యనగర్, ఇన్నర్ రింగురోడ్డు, పట్టాభిపురం ఎల్‌సీ గేట్ల వద్ద ఆర్‌వోబీలు టెండర్ దశలోనే ఉన్నాయి. వాటికి భూసేకరణ చేయాల్సి ఉంది. గుంటూరు ఛానల్ పొడిగింపు ప్రాజెక్టు భూసేకరణ దశలో ఉన్నది.

● అమరావతి రాజధాని మీదగా ఎర్రుబాలెం - నంబూరు నూతన రైలుమార్గం మంజూరైంది. ఈ ప్రాజెక్టుకు భూసేకరణ చేస్తేనే రైల్వే ముందడుగు వేయడానికి అవకాశం ఉంటుంది.

● రేషన్ మాఫియా జిల్లాలో అధికార యంత్రాంగానికి సవాలు విసురుతోన్నది. ఎన్ని నిబంధనలు కఠినతరం చేసినా రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తూనే ఉన్నారు. డీలర్లు, మాఫియా, రైస్‌మిల్లర్లు కూడబలుక్కుని రాజకీయ అండదండలతో రేషన్ బియ్యాన్ని జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. తనిఖీలు, విజిలెన్స్ దాడులు నామమాత్రంగా మారాయి. 6ఏ కేసులు వల్ల ఎలాంటి భయం లేకుండా పోయింది.

● కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల్లో కొంతమంది సిబ్బంది చేయి తడపనిదే ఫైలు ముందుకు కదలడం లేదు. కొన్నింటికి అయితే రూ.లక్షకు పైగానే వసూలు చేసి పంచుకుంటున్నారు.

రాజధానిలో.. రుణ ఘోష

(5వ పేజీ తరువాయి)

పాలనలో రైతులకు కౌలు రాకపోవడం, అప్పటి ప్రభుత్వ వేధింపులతో రైతులు అప్పులు పాలయ్యారు. నియమాలు, సాంకేతిక కారణాలు చూపుతూ రుణాలు ఇవ్వకుండా బ్యాంకర్లు ముఖం చాటేశాయి. దీంతో కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, వైద్య చికిత్సలకు తప్పనిసరి పరిస్థితుల్లో వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చుకుని అనేక మంది రైతులు తమ ప్లాట్లు కోల్పోయారు. దీనికి తోడు భూములు ప్రభుత్వానికి ఇవ్వడంతో ఆ భూములపై వారికి సహకార రుణాలు కూడా పొందే అవకాశం లేకుండా పోయింది.

రైతుల భూముల్లోనే బ్యాంకుల నిర్మాణాలు

రైతులు ఇచ్చిన భూముల్లోనే అన్ని జాతీయ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలను నిర్మించుకుంటున్నాయి. తాజాగా ఎస్‌బీఐ తన కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభించింది. అయితే బ్యాంకులు ఆ స్థలాలపై తమకు రుణాలు ఇచ్చేందుకు నిరాకరించడం ఏమిటని పలువురు రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. తమ భూముల్లో కార్యాలయాలు నిర్మించుకుంటూ తమకే రుణాలు ఇవ్వమని చెప్పి అవమానించడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య ప్లాటు ధర రూ. 60 వేలు ఉన్నా ఆ మేరకు ఇవ్వకపోయినా, కనీసం రిజిస్ట్రేషన్ ధర రూ.5 వేలు ఉందని, ఆ ధర మేరకైనా రుణాలు ఇవ్వవచ్చుగా అని రైతులు ఆవేదన చెందుతున్నారు.

పిచ్చోడి పెత్తనంలో గత ఐదేళ్ల పాలన : డేగల



డేగల ప్రభాకర్

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పిచ్చోడికి పెత్తనమిస్తే ఎలా ఉంటుందో 2019-24 మధ్యకాలంలో పరిపాలన చూస్తే అర్థమవుతుందని, జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి చేశాడని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ విరుచుకుపడ్డారు. గుంటూరు నగర కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'ఇప్పుడు ఆ పిచ్చోడు తనకు ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతు న్నాడు. ప్రతిపక్ష హోదా తాము ఇచ్చేది కాదని, ప్రజలిచ్చేదని ఎన్నిసార్లు చెబుతున్నా అర్థం కావడం లేదని మండిపడ్డారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో డిపాజిట్ పోయాక, ఉన్న కాస్తో కూస్తో మైండ్ కూడా పోయి, పూర్తి పిచ్చోడిగా వ్యవహరిస్తున్నాడని అన్నారు.

సోషల్ మీడియాలో చౌకబారు విమర్శలు చేస్తే తాట తీస్తాం

● ఎమ్మెల్యే నసీర్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో చౌకబారు విమర్శలు చేస్తే తాటతీస్తాం అంటూ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత గుంటూరులో శుక్రవారం ఆయన రూ.1.42 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలోనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. పాత గుంటూరులో గత ప్రభుత్వంలో టీడీపీ కార్పొరేటర్‌ను గెలిపించినందుకు ఐదేళ్లు ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి దూరం చేశారని తెలిపారు. వైసీపీ నాయకులు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని చౌకబారు విమర్శలు చేస్తే తాటతీస్తామని హెచ్చరించారు. దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని, తాను ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. గుంటూరు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు.

● గుంటూరు నగరానికి సరఫరా అయ్యే మంచినీటిని అంచెలంచెల పద్ధతిలో శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నామని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. తక్కెళ్లపాడు వద్ద వాటర్ వర్క్సును శుక్రవారం ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో నీటిశుద్ధిపై అడిగి తెలుసు కున్నారు.

● స్థానిక గుంట గ్రౌండ్ మైదానంలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ బజారును శుక్రవారం ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నేటి నుంచి అక్టోబరు 12వ తేదీ వరకు జరు గుతుందని, నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యోగులు బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేయాలి

● డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు



ఉద్యోగులకు నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న చైర్మన్ మక్కెన, పక్కన సీఈవో అజయ్‌కిషోర్ తదితరులు

గుంటూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు తెలిపారు. ఇటీవల ఐబీపీఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులై 22మంది అసిస్టెంట్ మేనేజర్లుగా, 19 మంది స్టాఫ్ అసిస్టెంట్‌లకు గుంటూరు బ్రాడీపేటలోనున్న ఎన్‌టీఆర్ సహకార భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మక్కెన నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ బ్యాంకులో ఉద్యోగాలు సాధించిన అధికారులు, ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సీహెచ్ అజయ్‌కిషోర్, జీఎంలు కృష్ణవేణి, వీవీఎస్ ఫణికుమార్, కె.మాధవి తదితరులున్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలి

● కేసన శంకరరావు

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ లతో పాటు బీసీలకు రక్షణ చట్టం వంటి డిమాండ్ల సాధన కోసం సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గుంటూరులో శుక్రవారం బీసీల నిరసన ప్రదర్శన జరిగింది. హిందూ కళాశాల సెంటర్‌లోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వే షన్‌లు అమలు చేసి ఎన్నికలు జరపాలన్నారు. అనంతరం డీఆర్‌వో ఖాజావలికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, పొరేపల్లి మహేష్, కోలా అశోక్ తదితరులున్నారు.

ఘనంగా ప్రారంభమైన అమరావతి నాట్యోత్సవం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కేఆర్‌కేఎం మెమోరియల్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే అమరావతి నాట్యోత్సవం 2025 స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నమయ్య కళా వేదికపై ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయంలను భవిష్యత్తు తరాలకు అందజేయాలన్నారు. అనంతరం కేరళ కళాకారిణి రాధికశ్రీ ప్రదర్శించిన బాలే నృత్యాలు, కాజా వెంకట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో త్యాగరాజ విరచిత ప్రహ్లాద భక్తి విజయం నృత్య రూప కం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఐపీఆర్ డీడీగా రమేష్ బాధ్యతల స్వీకారం

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్(డీడీ)గా లోచర్ల రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పార్వతీపురం మన్యం జిల్లా సహాయ సంచాలకుడిగా పనిచేస్తూ పదోన్నతి పొందిన రమేష్‌ను గుంటూరు జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమిస్తూ సమాచార శాఖ సంచాలకుడు ఇటీవలే ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన శుక్రవారం బ్రాడీపేటలోని ఐపీఆర్ కార్యాలయానికి వచ్చి ఇప్పటివరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్యాంకుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

గుంటూరు(విద్య), సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు సెల్‌ఫోన్ రిపేరింగ్ సర్వీసింగ్, బ్యూటీషన్ కోర్సుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ సందీప్‌బాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 లోగా కొత్తపేటలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో సంప్రదించాలని చెప్పారు. వివరాలకు 0863- 2336912, 8125397953లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రాజకీయాలకు అతీతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

● కువిమర్శలు చేస్తే సహించం

● కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్

గుంటూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నట్లు టీడీపీ కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ తెలిపారు. ఏటుకూరు రోడ్డులోనున్న అమ్మవారి ఆలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. ఉత్సవ కమిటీ సభ్యులపై, గత ఉత్సవాల్లో జమ, ఖర్చులపై వైసీపీ నాయకులపై ఆరోపణలు చేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో తూర్పు ఎమ్మెల్యేగా ముస్తఫా శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయ పాలకవర్గం పేరుతో భ్రష్టు పట్టించారని విమర్శించారు. అమ్మవారి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని, గత ఉత్సవాల జమ, ఖర్చులపై కూడా తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, ఎటువంటి చర్చకైనా సిద్ధమేనన్నారు. ఆధారాలు నిరూపించకపోతే ఆమె పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కోట వెంకటశివశేషగిరిరావు మాట్లాడుతూ ఉత్సవాలపై కువిమర్శలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.

జీజీహెచ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సుమారు 40 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి జీజీహెచ్ క్యాజువాలిటీ రాంప్ వద్ద పడి ఉండగా అక్కడి వారు ఈనెల 6న ప్రభుత్వ హాస్పిటల్ క్యాజువాలిటీ రూంకు తరలించారు. సదరు వ్యక్తి అప్పటికే మరణించినట్లుగా క్యాజువాలిటీ డాక్టర్ నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచి కొత్తపేట పోలీసులకు సమాచారం అందించారు.

● సుమారు 55 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి జీజీహెచ్‌లో మృతి చెందాడు. ఈనెల 5న జీజీహెచ్ వద్ద పడి ఉండగా అక్కడి వారు క్యాజువాలిటీ రూంకు తరలించగా సదరు వ్యక్తిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లుగా నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు.

● సుమారు 50 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి జీజీహెచ్ వాచ్ ఎదుట డివైడర్‌పై మృతి చెందాడు. ఈనెల 11న డివైడర్ మీద పడుకొని చనిపోయి ఉండగా చుట్టుపక్కల వారు ఇచ్చిన సమాచారం మేరకు కొత్తపేట పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఆయా మృతుల ఆచూకీ తెలిసిన వారు కొత్తపేట సీఐ 8688831320ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

గుంతలకు గ్రావెల్ పోయించిన ట్రాఫిక్ పోలీసులు

గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : నిత్యం వేలాది వాహన రాకపోకలు సాగించే పలకలూరు రోడ్డు అధ్వానంగా తయారైంది. గుజ్జనగుండ్ల సెంటర్ నుంచి కృష్ణబాబు కాలనీ వరకు రోడ్డు పూర్తిగా పాడైంది. భారీ గుంతల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలో అత్యంత ప్రమాదకరంగా ఉన్న ఒకటి, రెండు గుంతలను వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య శుక్రవారం ఆ రోడ్డులో వెళ్తున్న గ్రావెల్ ట్రాక్టర్ నుంచి కొంతవరకు పోయించారు. రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

నర్సింగ్ డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభం

గుంటూరు (మెడికల్), సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తొలిసారిగా గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలోని నర్సింగ్ పాఠశాలలో పాఠ్యాంశాల బోధనకు డిజిటల్ క్లాస్ లు నిర్వహించడం అభినందనీయమని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వాస్పత్రి నర్సింగ్ స్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఆయన ప్రారంభించారు. ప్రొజెక్టర్‌ను విశ్రాంత ప్రిన్సిపాల్ ఏ మల్లేశ్వరి, స్క్రీన్‌ను సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో దేవిప్రియ, శ్రీనివాస రాజు, నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ, ఎలిజబెత్, నర్సింగ్ ట్యూటర్లు అనసూయ, తాహాస్సిసా, శాంతిశ్రీ, వార్డెన్ సుజాత, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుంటూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రెండో శనివారం పురస్కరించుకొని విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని గుంటూరు టౌన్-1 ఈఈ శ్రీనివాసబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వేర్వేరు ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

జిల్లాకు 1200 మెట్రిక్ టన్నుల యూరియా : ఏడీఏ

గుంటూరు సిటీ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాకు 1200 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు వచ్చినట్లు ఏడీఏ మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం గుంటూరు సమీపంలోని రెడ్డిపాలెం రైల్వే గూడ్స్ పాయింట్‌కు యూరియా నిల్వలు వచ్చినట్లు తెలియజేశారు. తాజాగా వచ్చిన 1200 మెట్రిక్ టన్నుల్లో 300 మెట్రిక్ టన్నులు ప్రయివేట్ డీలర్లకు, 900 మెట్రిక్ టన్నులు మార్క్‌ఫెడ్‌కు కేటాయించినట్లు తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా మండలాలకు సరఫరా చేస్తున్నామని మోహన్‌రావు వెల్లడించారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

అక్రమ మైనింగ్ పై ఉక్కుపాదం

● జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మేడికొండూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పేరేచర్ల గ్రామపరిధిలో ఉన్న జిల్లా పరిషత్ భూమిలో అక్రమ మైనింగ్‌కు పాల్పడే వారి పై ఉక్కుపాదం మోపు తామని జడ్పీ డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ వెల్లడించారు. పేరేచర్లలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్న విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' శుక్రవారం వెలుగులోకి తెచ్చింది. కథనానికి స్పందించిన డిప్యూటీ సీఈవో పేరేచర్ల గ్రామంలో ఉన్న సర్వే నెం.581లో 63ఎకరాల 60 సెంట్లు జిల్లా పరిషత్ క్వారీ భూమిని సందర్శించారు. రాత్రి వేళల్లో అక్కడ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నట్లు డిప్యూటీ సీఈవో నిర్వహించిన విచారణలో తేలింది. ఇక మీదట గ్రావెల్ తవ్వకాలు జరుపకుండా చుట్టూ సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయటం తో పాటు, ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయాలని ఆయన స్థానిక ఎంపీడీవోను ఆదేశించారు. ఒక వేళ ఆ స్థలంలోకి రావటానికి ఎవరైనా ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని ఆదేశించారు.

డ్రెయిన్లపై ర్యాంప్‌లు తొలగించాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో డ్రెయిన్లలో వ్యర్థాలు తీయడానికి వీల్లేకుండా ఏర్పాటు చేసిన ర్యాంప్‌లను వార్డు సచివాలయాల వారీగా తక్షణం తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్నంబజార్, ఏలూరు బజార్ తదితర ప్రాంతాల్లో డ్రెయిన్లపై ర్యాంప్‌లను, శ్రీనివాసరావు తోట ప్రాంతంలో డ్రెయిన్లలో పేరుకున్న వ్యర్థాలను, పీకల వాగు పక్కన చెత్త డంపింగ్‌ను, చౌడవరంలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

సీజనల్ హాస్టల్‌కు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

గుంటూరు(విద్య) సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక మిర్చి యార్డు సమీపంలో సీజనల్ హాస్టల్ ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు స్వీకరించే గడువును ఈ నెల 15 వరకు పొడిగించినట్లు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్వాక్రా గ్రూపులు, స్వచ్ఛంద సంస్థలు ఈ నెల 15 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం డీఈవో కార్యాలయం ఆవరణలో ఉన్న సమగ్ర శిక్ష కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ప్రదేశం : గుంటూరు | అధీకృత అధికారి
తేది : 11-09-2025 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ప్రదేశం : గుంటూరు | అధీకృత అధికారి
తేది : 11-09-2025 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్‌లోన్ సెంటర్ (ఆర్ఏసిపిసి), డోర్ నెం.26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004

సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

తేది : 21-08-2025 | అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India — హిందూ కాలేజి క్యాంపస్ బ్రాంచి-02031

ఇ-వేలం అమ్మకం ప్రకటన

విక్రయానికి సంబంధించిన నియమ నిబంధనల వివరాలకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.co.in/https://baanknet.com ను దర్శించగలరు.

ఇళ్లపై విస్తరిస్తున్న సోలార్ పలకలు..

● సూర్యఘర్ పథకంపై ప్రజల ఆసక్తి
● వేమూరులో 312 మంది రాయితీ వినియోగం
● యాప్ ద్వారా దరఖాస్తులు ● అదాని కంపెనీ.. ఆటోమెటిక్ మీటర్లు

వేమూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ బిజిలి యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంపర్ ఆఫర్‌తో రాయితీలు ప్రకటించడంతో విద్యుత్ వినియోగదారులు సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారు. 200 యూనిట్స్ వరకు విద్యుత్ ఉచితంగా పొందే ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తోంది. బీసీ, ఓసీలకు సబ్సిడీని ప్రకటించడంతో వేమూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో పీఎం సూర్యఘర్ యాప్ ద్వారా ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారు. కేవలం 45 రోజుల వ్యవధిలో నియోజకవర్గం నుంచి 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం రాయితీపై రెండు రోజుల వ్యవధిలోనే వారి గృహాలపై సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేసింది. ప్లేట్స్ ఏర్పాటు చేసిన తక్షణమే అదానీ కంపెనీ ద్వారా ఆటోమేటిక్ మీటర్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ మీటర్ల ద్వారా ట్రాన్స్ కో సిబ్బంది విద్యుత్ యూనిట్స్ రికార్డు చేస్తారు. వినియోగదారుడి గృహ అవసరాలకు సరిపోను..మిగులు విద్యుత్‌ను ఆటోమేటిక్‌గా ట్రాన్స్ కో సిస్టంకు చేరుతుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి ట్రాన్స్ కో యూనిట్‌కు రెండు రూపాయల పది పైసల చొప్పున వినియోగదారుని బ్యాంకు ఖాతాకు జమ చేస్తుంది. వేమూరు మండలంలో 85, చుండూరు మండలంలో 52 , అమృతలూరులో 60, భట్టిప్రోలులో 70, కొల్లూరు మండలంలో 45 మంది వినియోగదారులు సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకున్నట్లు ట్రాన్స్ కో అధికారులు వివరించారు. వీరంతా 3 కిలోవాట్స్ ప్లేట్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు. వాటి ఖరీదు రూ.2 లక్షలు కాగా ప్రభుత్వం ఇచ్చే రూ.78 వేలు రాయితీ ఇస్తోంది. మిగిలింది వినియోగదారుడు చెల్లించాలి.. దీనికి కూడా బ్యాంకర్లు రుణ సదుపాయం కల్పించేందుకు వినియోగదారులకు సహకరిస్తున్నారు.


వేమూరులో వినియోగదారుని ఇంటిపై సోలార్ ప్లేట్స్ బిగిస్తున్న టెక్నీషియన్లు

నరసపూర్, మైసూరుకు ప్రత్యేక రైళ్లు



గుంటూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పండగల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా నరసపూర్, మైసూరుకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 07033 నరసపూర్ - మైసూరు ప్రత్యేక రైలు ఈ నెల 19, 22, 26, 29, అక్టోబరు 3, 6, 10, 13, 17, 20, 24, 27, 31 తేదీల్లో ఉదయం 11.35కి బయలుదేరి మధ్యాహ్నం 3.15కి గుంటూరు, 4.03కి సత్తెనపల్లి, 4.33కి పిడుగురాళ్ల, సాయంత్రం 5.03కి నడికుడి, రాత్రి 10.05కి సికింద్రాబాద్, మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు మైసూరుకు చేరుకొంటుంది. 07034 మైసూరు - నరసపూర్ ప్రత్యేక రైలు ఈ నెల 20, 23, 27, 30, అక్టోబరు 4, 7, 11, 14, 18, 21, 25, 28, నవంబరు 1 తేదీల్లో సాయంత్రం 5.20కి బయలుదేరి రాత్రి 8.45కి బెంగళూరు, మరుసటి రోజు ఉదయం 10.10కి సికింద్రాబాద్, మధ్యాహ్నం 12.58కి నడికుడి, 1.28కి పిడుగురాళ్ల, 1.58కి సత్తెనపల్లి, సాయంత్రం 4.45కి గుంటూరు, రాత్రి 9 గంటలకు నరసపూర్ చేరుకొంటుందన్నారు. స్లీ పర్, ఏసీ త్రీటైర్, టూ టైర్ బోగీలు ఉంటాయి.

ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యంతో..
ప్రాణం పోతోంది

అన్నింటికీ..యాంటీ బయోటిక్స్

సత్తెనపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు జిల్లా తురకపాలెంలో తీవ్ర కలకలం రేపిన వరుస మరణాల కేసులో స్థానిక ఆర్‌ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యమే కారణమని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటున్నారు. కలుషితమైన సిలేన్ వాడకం, మోతాదుకు మించి శక్తి వంతమైన యాంటి బయోటిక్స్ వాడినట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం సత్తెనపల్లి డివిజన్‌లో కూడా జ్వరాలు ప్రబలుతున్నాయి. గ్రామీణ ప్రజలు ముందుగా ఆర్‌ఎంపీ వద్దే చికిత్స పొందుతున్నారు.

● సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు, రాజుపాలెం, ముప్పాళ్ళ, సత్తెనపల్లి మండలాల్లో గ్రామీణ ప్రాంతాలు ఎక్కువ. ప్రస్తుతం ప్రాథమిక వైద్య చికిత్సల పేరుతో ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లను పొందిన వారు వైద్యుల అవతారం ఎత్తేశారు. కాలు తెగినా కట్టు కట్టాలే తప్ప.. కుట్లు వేయటానికి అర్హత లేని వారు డాక్టర్ బోర్డులు పెట్టుకొని క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. మరి కొంత మంది మెడికల్ షాపులు, ఆస్పత్రులు నిర్వహిస్తూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సినిమాలో శంకర్ దాదా ఎంబీబీఎస్ చేయడానికి మోసం చేస్తే నిజ జీవితంలో ఆర్‌ఎంపీలు ఏకంగా వైద్యం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో కొన్ని చోట్ల ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఆయా మండలాల్లో రెండు వందల మందికి పైగా ఆర్‌ఎంపీలు, పీఎంపీలుగా పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులుగా అవతారం ఎత్తి ప్రజలపై తమ వైద్య ప్రయోగాలు చేస్తున్నారు. మరి కొంతమంది తమ హస్తవాసి మంచిదంటూ ఆపరేషన్‌లు కూడా చేస్తూ ప్రజల ప్రాణాలను గాలిలో కలిపేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రిళ్ల ప్రభుత్వ, క్వాలిఫైడ్ వైద్యులు అందుబాటులో లేక పోవడంతో ఆర్‌ఎంపీలు, పీఎంపీలు ప్రజల గుమ్మాల్లో వాలుతున్నారు. సమయానికి వైద్యం చేయడంతో ప్రజల్లో వారిపై నమ్మకం కలుగుతోంది.

● కొందరు ఆర్‌ఎంపీలు ప్రమాదకర యాంటీ బయోటిక్స్ స్టెరాయిడ్స్ రాస్తున్నారు. దద్దుర్లు వచ్చినా అవే వాడుతున్నారు. వారు ఇచ్చిన స్టెరాయిడ్స్ అత్యధిక పవర్ కలిగిన యాంటీ బయోటిక్స్ వల్ల వైద్యం చేయడానికి ఆస్కారం లేకుండా పోతోంది. కొంత మంది ఆర్‌ఎంపీ, పీఎంపీలు పట్టణాల్లోని ప్రైవేట్ వైద్యశాలలతో ఒప్పందాలు చేసుకొని తమ ప్రాంతాల నుంచి రోగులను పంపించి పర్సన్‌టేజ్‌లను అందుకుంటున్నారు. ఇంకా కొంత మంది గ్రామాల్లో తమ వద్దకు వచ్చే రోగులకు జనరిక్ మందులను అంటగట్టి అధిక సొమ్ములు వసూలు చేస్తున్నారు. యాంటీ బయోటిక్స్ స్టెరాయిడ్స్‌ను వాడటం వల్ల రోగుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి.. చిన్న వ్యాధిని కూడా తగ్గించుకోలేని పరిస్థితులు వస్తున్నాయి. ఆర్‌ఎంపీ, పీఎంపీల వద్ద గ్రామాల్లో వైద్యం చేయించుకున్న 30 సంవత్సరాల్లోపు యువకులు కూడా బీపీ, షుగర్ బారీన పడుతున్నారు. ఆర్‌ఎంపీ, పీఎంపీల వైద్య సేవలపై హైకోర్టు, సుప్రీం కోర్టులు ఎన్నో తీర్పులు ఇచ్చాయి. ప్రభుత్వాలు వాటిని అమలు చేయక పోవడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. సంబందిత వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు వీటిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి.. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కేంద్ర పథకం..వితంతువులకు ఆర్థిక సాయం



● దరఖాస్తు చేసుకుంటే రూ.20 వేలు
● 18-59 మధ్య వయస్సు వారు అర్హులు
● 2017 ఏప్రిల్ 12 తర్వాత భర్త మరణించిన వారికి అవకాశం

వేమూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు పరిచే అనేక పథకాలలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్) ఒకటి. ఇది వితంతువుల కోసంగా ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రచారంలో లేక బాధితులకు సాయం అందడం లేదు. ఒక కుటుంబంలో ప్రాథమిక సంపాదన కలిగిన వ్యక్తి మరణిస్తే.. ఒకేసారి రూ.20 వేల సాయం ఈ పథకం ద్వారా అందుతుంది. అతని భార్యకు ఈ సాయాన్ని అందిస్తారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉండి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వితంతు మహిళకు మాత్రమే ఈ సంక్షేమ పథకం వర్తిస్తుంది. 2017 ఏప్రిల్ 12వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఈ పథకం అమలులోకి వచ్చిన తదుపరి మృతి చెందిన వ్యక్తి భార్యకు నిబంధనల ప్రకారం వినియోగించుకునే అవకాశం ఉంది. సహజంగా లేదా ఇతరత్రా కారణాలతో మరణించినా పథకం వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అందించే సాధారణ పింఛన్లు, స్పౌజ్ పింఛన్లు అందుకునే వారు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన దరఖాస్తును మండల రెవెన్యూ కార్యాలయాల్లో ఇస్తారు. దరఖాస్తు పూర్తి చేసి తిరిగి తహసీల్దార్ కార్యాలయంలోనే సమర్పించాలి. దరఖాస్తుతో పాటుగా వయస్సు, మరణించిన వ్యక్తి ధృవీకరణ పత్రాలు, ఆధార్, ఆదాయం, రేషన్ కార్డు జిరాక్సులతో పాటు బ్యాంకు ఖాతా నంబరు కూడా అందించాలి. తహసీల్దార్ దరఖాస్తును పూర్తిగా పరిశీలన చేసిన అనంతరం.. ఆన్‌లైన్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు. కేంద్ర రెవెన్యూ శాఖ ఆమోదంతో లబ్ధిదారులు బ్యాంకు ఖాతాకు రూ.20 వేలు నగదు జమ చేస్తారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఈ పథకానికి దరఖాస్తులు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కూడా అర్హులైన మహిళలు పథకాన్ని వినియోగించుకునేందుకు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాల్సి ఉంది.

ఆ రైళ్ల కోసం..
నిడుబ్రోలు నిరీక్షణ..!

● రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్‌కు వినతులు
● దశాబ్దాలుగా తప్పని ఎదురుచూపులు
● గుంటూరు, తెనాలి, బాపట్ల వెళ్తున్న ప్రయాణికులు
● తమలపాకు, మినుముల వ్యాపారులకు అవస్థలు

పొన్నూరుటౌన్, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌కు విశిష్ట స్థానం ఉంది. ప్రముఖ స్వతంత్ర్య సమర యోధుడు ఆచార్య ఎన్జీ రంగా స్వగ్రామం నిడుబ్రోలు. దశాబ్దాల క్రితమే ఈ రైల్వేస్టేషన్ ఏర్పాటైంది. విజయవాడ - చెన్నై ప్రధాన రైలు మార్గంలోని నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో నిన్న మొన్నటి వరకు వసతుల కొరత వేధించేది. ఇటీవల రైల్వేస్టేషన్‌ను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశారు. కానీ, ఇక్కడ ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్టు సౌకర్యం కల్పించ లేదు. ప్రయాణికులు దశాబ్దాలుగా ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపదల కోసం ఎదురుచూస్తున్నారు. ప్యాసింజర్ రైళ్లతో పాటు డివిజన్‌కే పరిమితమైన పినాకిని, పూరి, తిరుపతి వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్లే ఇక్కడ ఆగుతున్నాయి. ఇతర రాష్ట్రాలకు ప్రయాణించే వ్యాపారులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. పొన్నూరు ప్రాంతంలో పండించే తమలపాకు, అపరాల పంటలు ఎగుమతి అవుతుంటాయి. పంట ఉత్పత్తుల కోసం వ్యాపారులు పొన్నూరు ప్రాంతానికి రావాలన్నా.. తిరిగి వెళ్లాలన్న నిడుబ్రోలు రైల్వేస్టేషన్ ప్రధాన రవాణా సాధనంగా ఉంది. బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లే రైళ్లకు హాల్టు లేక.. మరోవైపు బస్సు సౌకర్యం కూడా లేకపోవడంతో ప్రయాణికులు సమీపంలోని గుంటూరు, తెనాలి, బాపట్ల వంటి ప్రాంతాలకు వెళ్లి.. అక్కడి నుంచి రైలు ప్రయాణాలు సాగిసున్నారు.



నిడుబ్రోలు రైల్వే స్టేషన్

ఆదాయం లేదనే నెపం..

పొన్నూరు ప్రాంతం ప్రముఖ స్వతంత్ర సమరయోధులకు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు స్వగ్రామం. గతంలో ఇక్కడ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల కోసం ఉద్యమాలు జరిగాయి. ఈ సమయంలో ప్రజా ప్రతినిధులు స్పందించి రైల్వే శాఖ అధికారులను హాల్టు కోసం సంప్రదించారు. అయితే ఆదాయం తక్కువగా ఉందనే నెపంతో రైళ్ల హాల్టులకు రైల్వే శాఖ మొగ్గు చూపలేదు. ప్రధానంగా సికింద్రాబాద్ నుంచి గూడూరు వెళ్లే సింహపూరి ఎక్స్‌ప్రెస్, జన శతాబ్ది, నారాయణద్రి, శేషాద్రి వంటి రైళ్లకు ఇక్కడ హాల్టు సౌకర్యం కల్పించడం వల్ల ప్రయాణికుల సంఖ్య పెరగడంతో పాటు రైల్వే శాఖ ఆదాయం పెరుగుతుందని పట్టణ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ప్రధానంగా రైల్వే స్టేషన్‌కి వెళ్లే రహదారిని అభివృద్ధి చేయాలి. రహదారిలో వీధి దీపాలు ఏర్పాటు చేసి, మహిళా ప్రయాణికులు రాత్రి వేళ రాకపోకలు సాగించేందుకు అవసరమైన రక్షణ సౌకర్యాలు కల్పించాలి. వయోవృద్ధులు దివ్యాంగుల కోసం లిఫ్ట్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలి. వీటితో పాటు రైల్వే కోచ్ సమాచారం తెలిపే డిస్ప్లే బోర్డుల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు ఉన్నాయి. అలాగే పొన్నూరు వైపు కూడా టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయడం, గతంలో ఉన్న తమలపాకులు, చేపల ఎగుమతుల కోసం ఉన్న పార్సిల్ కౌంటర్ల ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి పట్టణ వాసులు విజ్ఞప్తి మేరకు నిడుబ్రోలు రైల్వేస్టేషన్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టు సౌకర్యం కల్పించాలని పొన్నూరు ప్రాంత వాసులు వేడుకుంటున్నారు.

తురకపాలెం మరణాలపై వారంలో నివేదిక అందజేయాలి

● అధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశం
● 109 బ్లడ్ కల్చర్ రిపోర్టుల్లో 4 శాతం మెలియోడోసిస్ కేసులు
● రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష


సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి సత్యకుమార్

గుంటూరు మెడికల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలపై సమగ్ర నివేదికను వారంలోగా అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. తురకపాలెంలో సీనియర్ వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతూనే ఉండాలని ఆయన సూచించారు. తురకపాలెంలో నమోదైన వరుస మరణాల గురించి జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లే సమయంలో జ్వర పీడితులు ఎక్కువగా ఉంటే ఆ సమాచారం జిల్లా అధికారుల ద్వారా రాష్ట్ర అధికారులకు వెంటనే అందే వ్యవస్థను (సర్వైలైన్స్) శాఖాపరంగా పటిష్ఠం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలు, స్థానికుల నుంచి సేకరించిన రక్త నమూనాలు, వాటి ఫలితాల గురించి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ ఇతర అధికారులు మంత్రి సత్యకుమార్‌కు వివరించారు.

మరణాల నమోదుకు యాప్‌లో ప్రత్యేక ఆప్షన్

తురకపాలెం ఘటన అనుభవంతో క్షేత్రస్థాయిలో ఉండే ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు యాప్‌లో ఏ రోజుకు ఆ రోజు గ్రామాల్లో సంభవించిన మరణాల గురించి నమోదు చేస్తారు. నిర్దిష్ట సంఖ్య కంటే మరణాల నమోదు ఎక్కువగా జరిగితే వెంటనే అలెర్ట్ మెసేజ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి, రాష్ట్ర అధికారులకు ఏకకాలంలో వచ్చేలా వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నారు. దీనివల్ల సకాలంలో సంబంధిత ప్రాంతాల్లోని పరిస్థితులపై అప్రమత్తమై వెంటనే సత్వర చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని అధికారులు మంత్రికి వివరించారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలపై సిఫార్సులతో ఇచ్చే నివేదికలో అక్కడ పర్యటించిన వైద్య బృందాల అభిప్రాయాలు, చేసిన సిఫార్సులు ఉండాలన్నారు.

కొత్తరెడ్డిపాలెంలోనూ అధ్యయనం చేయాలి?

తురకపాలెం మాదిరిగానే సమీపంలో ఉన్న కొత్తరెడ్డిపాలెం గ్రామస్తులకు కూడా పరీక్షలు చేయాలన్నారు. ఇక్కడి సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఇంచుమించు తురకపాలెం మాదిరిగానే ఉన్నాయని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంటు డాక్టర్ రమణ యశస్వి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

59 శాతం మందిలో కొలెస్ట్రాల్ సమస్య అధికం

తురకపాలెంలో 2018 మంది 18 ఏళ్ల పైబడిన వారున్నారు. వీరిలో 1,501 మంది స్థానికంగా ఉన్నారు. మిగిలిన వేరే ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించారు. అందుబాట్లో ఉన్న 1,501 మందికి 42 రకాల పరీక్షలు నిర్వహించారు. రెండు వారాలుగా ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న వైద్య పరీక్షల ప్రాథమిక అంశాలను ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్‌కు అందజేశారు. ఈ వివరాలను పరిశీలిస్తే...

● గ్రామంలో 109 మంది జ్వర పీడితులను గుర్తించి వీరి నుంచి వైద్య శిబిరాల ద్వారా రక్త నమూనాలు సేకరించారు. బ్లడ్ కల్చర్ పరీక్ష ద్వారా కేవలం నాలుగు శాతం మందిలో 'మెలియోడోసిస్' ఉన్నట్లు గుర్తించారు. ఈ రోగుల్లో ఒకరు మరణించారు. మరో ముగ్గురు కోలుకున్నారు'

● గ్రామంలో సేకరించిన మట్టి నమూనాల పరీక్షల ఫలితాలు ఇంకా అందాల్సి ఉంది.

● గ్రామంలో 7 శాతం మందికి మధుమేహం ఉంది. 6 శాతం మందికి కిడ్నీకి సంబంధించిన రీనల్ ఫంక్షన్ టెస్టు (ఆర్ఎఫ్‌టీ)లో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి ఎక్కువగా ఉన్నాయి.

● 10 శాతం మందికి లివర్ ఫంక్షన్ టెస్టులో సమస్య ఉన్నట్లు తేలింది.

● లిపిడ్ ప్రొఫైల్ టెస్టులో (కొలెస్ట్రాల్) 59 శాతం మందిలో సమస్య ఉంది.

● తెల్ల రక్తకణాల పరీక్షలో 13 శాతం మందికి మోతాదుకు మించి సమస్య ఉంది.

● 14 శాతం మందిలో ఏదో ఒక ఇన్‌ఫెక్షన్ (లింఫోసైటిస్) ఉన్నట్లు నిర్ధారణ జరిగింది.

● 22 శాతం మందిలో ఎర్ర రక్తకణాల(ఆర్‌బిసి) సమస్య ఉంది.

● 48 శాతం మందిలో రక్తహీనత(ఎనీమియా) సమస్య ఉంది. వీరిలో 66 శాతం మంది మహిళలు ఉన్నారు.

ఏడు రోజుల్లో..
జ్యోతిర్లింగ సహిత దక్షిణ యాత్ర

● 23న సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైలు

హైదరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ఈ నెల 23న జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ్ యాత్ర భారత్ గౌరవ్ ప్రత్యేక టూరిస్టు రైలు బయలు దేరనుంది. వారం రోజుల్లో తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరులోని ఆలయాలను దర్శించుకునేందుకు వీలుగా తీర్థ యాత్ర ప్యాకేజీని ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) రూపొందించింది. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ్ యాత్ర ప్రత్యేక భారత్ గౌరవ్ టూరిస్టు రైలు విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. తీర్థయాత్రకు వెళ్లే ప్రయాణికులకు ఇతర రవాణా సౌకర్యంతో పాటు ప్యాకేజీలోనే క్యాటరింగ్ (ఉదయం టీ, అల్పాహారం, లంచ్-డిన్నర్) ఏర్పాట్లు చేసినట్టు ఐఆర్‌సీటీసీ అధికారులు తెలిపారు. ప్యాకేజీ ధర (ఒక్కొక్కరికి) ఎకానమీ రూ.14,100, స్లీపర్ 3 ఏసీ రూ.22,500, కంఫర్ట్ 2ఏసీలో రూ.29,500గా ఖరారు చేసినట్టు వివరించారు. మరిన్ని వివరాలు, బుకింగ్ కోసం 97013 60701, 92810 30726, 92810 30740, 92814 95845 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మలుపులు..ప్రమాదానికి పిలుపులు

● కానరాని హెచ్చరిక బోర్డులు ● వాహనదారులకు తప్పని ప్రమాదాలు

పెదకూరపాడు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పెదకూరపాడు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. మండలంలోని బుచ్చయ్యపాలెం గ్రామం నుంచి హుస్సేన్ నగరం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిలో ప్రమాదకరమైన మలుపు ఉంది. పరస గ్రామం నుంచి కంభంపాడు వెళ్లే ఆర్ అండ్‌బీ రోడ్డులో ప్రమాదకరమైన మూలమలుపు ఉన్నాయి. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన అంటున్నారు. ముఖ్యంగా 75 తాళ్లూరు, కాశిపాడు,పరస, అబ్బరాజుపాలెం గ్రామాల ప్రజలు.. కంభంపాడు గ్రామాల మీదగా గుంటూరు, 14 మైలు, తాడికొండ గ్రామాల వైపు నిత్యం అధిక సంఖ్యలో వాహనాలపై వెళ్తుంటారు. ఆర్టీసీ బస్సులు కూడా ఈ రూట్లో ప్రయాణిస్తూ ఉంటాయి. మలుపుల వద్ద రేడియం స్టిక్కర్లతో కూడిన హెచ్చరిక బోర్డులు కానీ వేగ నిరోధకాలు కానీ లేవు. రహదారి వెంబడి విద్యుత్ దీపాలు కూడా లేకపోవడంతో రాత్రులు అంధకారం కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. బుచ్చయ్యపాలెం, పరస గ్రామాల మూల ములపుల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేసి.. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


బుచ్చయ్యపాలెం - హుస్సేన్ నగరం మార్గంలోని మూల మలుపు


పరస - అమరావతి మార్గంలో మూల మలుపు

6 క్రస్ట్ గేట్ల ద్వారా నాగార్జున సాగర్ నీటి విడుదల

విజయపురిసౌత్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నీటి మట్టం శుక్రవారం నాటికి 589.90 అడుగులు ఉంది. ఇది 311.74 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10 వేలు, ఎడమ కాలువ ద్వారా 6,325 , ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,414, 6 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 48,540 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 1,00,979 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో 1,00,979 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.


6 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

ప్రకాశం బ్యారేజి దిగువకు 55,400 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతోపాటు ప్రధాన వాగుల నుంచి 68,786 క్యూసెక్కుల వరద నీరు శుక్రవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్లు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం నమోదు అవుతుండగా దిగువకు 53,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టా కాల్వకు 8,864, పశ్చిమ డెల్టాకు 6,522 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు. గుంటూరు చానల్‌కు నీటి విడుదలను నిలిపివేశారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 43.98 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 68,250 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతోంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మూడు గేట్లను ఎత్తి 72,236 క్యూసెక్కుల నీరు, మొత్తం 89,236 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతోంది.

1.0658 ఎంయూల విద్యుదుత్పత్తి

రెంటచింతల,సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జు సాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 7 గేట్లను 2 మీటర్లు, ఒక గేట్ మీటర్ మేర ఎత్తి 73,842 క్యూసెక్కులు, టేల్‌రేస్ చానల్ ద్వారా 8,476 మొత్తంగా 82,318 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు తెలిపారు. గురువారం అర్ధరాత్రి వరకు రెండు యూనిట్ల ద్వారా 1.0658 ఎంయూల విద్యుత్ ఉత్పత్తి జరిగిందన్నారు. రిజర్వాయర్‌లో 75.50(పూర్తిస్థాయి) మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 7.080(పూర్తి స్థాయి) టీఎంసీలకు సమానమన్నారు.సాగర్ నుంచి 82 వేల క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

రాజధాని రైతుల అర్జీలు పరిష్కరించేందుకు కృషి: నోడల్ అధికారి జయశ్రీ

తుళ్లూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌ను శుక్రవారం అధికారులు నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతు కూలీలు తమ అర్జీలను నోడల్ అధికారి పి.జయశ్రీకి అందజేశారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే పీజీఆర్ఎస్‌ను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి.సాయి శ్రీనివాస నాయక్, జి.రవీందర్, జి. భీమారావు, ఎం.శేషిరెడ్డి, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మంగళగిరి సిటీ, తాడేపల్లి (ఉండవల్లి), కాకుమాను, దుగ్గిరాల, ఫిరంగిపురం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు ప్రకటించారు. వినియోగదారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సీడీపీవో

ప్రత్తిపాడు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): చిన్న రేకుల షెడ్డులో అంగన్వాడీ కేంద్రాన్ని నడుపుతుండటంపై ప్రత్తిపాడు సీడీపీవో విజయలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తపై అసహనం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని నడింపాలెం ఎస్సీ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో బియ్యం నిల్వలలో తేడాలు ఉన్నట్లు గుర్తించారు.

పెనుమాకలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తాడేపల్లి (పెనుమాక), సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మంత్రి లోకేశ్ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేష తదితరులు పెనుమాకలో శుక్రవారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. గ్రామానికి చెందిన మాగంటి శ్రీదేవికి రూ.20వేలు, పఠాన్ మస్తాన్‌బీకి రూ.30028లు విలువైన చెక్కులను అందజేశారు.

పారిశుధ్య కార్మికుల ఆందోళన

● రెండు నెలల పెండింగ్ జీతం చెల్లించాలని నిరసన


సీఆర్‌డీఏ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, పారిశుధ్య కార్మికులు

తుళ్లూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ జీతాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రం తుళ్లూరులో శుక్రవారం పారిశుధ్య కార్మికులు సీఆర్‌డీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. సీఐటీయూ గుంటూరు జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణరావు, రాజధాని డివిజన్ అధ్యక్షుడు ఎం.రవి, పలువురు సంఘం నాయకులు పెండింగ్ జీతం వెంటనే చెల్లించాలని సీఆర్‌డీఏ అధికారులకు అర్జీ అందజేశారు. అధికారులు ఏజెన్సీపై వంకలు చెబుతూ కార్మికులకు నెలల తరబడి జీతాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారని వాపోయారు. రాష్ట్రమంతా పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.21వేల రూపాయలు ఇస్తుండగా, రాష్ట్ర రాజధాని అమరావతిలో కేవలం రూ.12 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ సుశీల కుంభగోపిరాజు సంఘం నాయకులు ఎల్.సుఖవేణి, వెలగలేటి బుజ్జి, విజయ్ కుమార్‌జోజి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం

జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మేడికొండూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పేరేచర్ల గ్రామపరిధిలో ఉన్న జిల్లా పరిషత్ భూమిలో అక్రమ మైనింగ్‌కు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని జడ్పీ డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ వెల్లడించారు. పేరేచర్లలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్న విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' శుక్రవారం వెలుగులోకి తెచ్చింది. కథనానికి స్పందించిన డిప్యూటీ సీఈవో పేరేచర్ల గ్రామంలో ఉన్న సర్వే నెం.581 య.63.60 జిల్లా పరిషత్ క్వారీ భూమిని సందర్శించారు. రాత్రి వేళల్లో అక్కడ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నట్లు డిప్యూటీ సీఈవో నిర్వహించిన విచారణలో తేలింది. ఇక మీదట గ్రావెల్ తవ్వకాలు జరుపకుండా చుట్టూ సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయటంతో పాటు, ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయాలని ఆయన స్థానిక ఎంపీడీవోను ఆదేశించారు. ఒక వేళ ఆ స్థలంలోకి రావటానికి ఎవరైనా ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని ఆదేశించారు.


పేరేచర్లలోని జిల్లా పరిషత్ భూమిని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ


లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

తాడికొండ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గుంటూరులోని కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ శుక్రవారం నాయకులతో కలిసి పంపిణీ చేశారు. మొత్తం రూ.20,58,646లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ధనేకుల సుబ్బారావు, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తురకపాలెంలో పరిస్థితి అదుపులోకి వస్తోంది

● ఎమ్మెల్యే బూర్ల

గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): తురకపాలెంలో పరిస్థితులు అదుపులోకి వస్తున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఆరోగ్య శాఖ వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు అందుతున్న వైద్యసేవలను ఆయన పర్యవేక్షించారు. రోగులకు అందుతున్న చికిత్సలను పరిశీలించారు. ప్రజలు తమ ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వాస్పత్రికి వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ విషయంలో తురకపాలెం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు రామాంజనేయులు తెలిపారు.


శిబిరంలో పరీక్షల వివరాలు పరిశీలిస్తున్న రామాంజనేయులు

ఐఈఈఈ సభ్యత్వంతో ఎన్నో ప్రయోజనాలు: డాక్టర్ స్వర్ణశ్రీ

వట్టిచెరుకూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఐఈఈఈలో సభ్యత్వం పొందటం ద్వారా టెక్నాలజీ పరిజ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఐఈఈఈ గుంటూరు ఉప శాఖ వైస్ చైర్మన్ డాక్టర్ స్వర్ణశ్రీ వెల్లడించారు. మండలంలోని పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సాంకేతిక సదస్సును ఐఈఈఈ గుంటూరు ఉప శాఖ వైస్ చైర్మన్ డాక్టర్ స్వర్ణశ్రీ కాట్రగడ్డ ప్రారంభించారు. అనంతరం ప్రజ్ఞ 2025 లోగోను ఆవిష్కరించారు.

తెలుగు వారిని రక్షించడంలో లోకేశ్ కృషి అపూర్వం

పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో చిక్కుకుపోయిన 215మంది తెలుగు వారిని సురక్షితంగా స్వస్థలాలకు రప్పించడంలో మంత్రి నారా లోకేశ్ పాత్ర అపూర్వమని ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. నేపాల్ పర్యటనకు వెళ్లి అక్కడ జరుగుతున్న అల్లర్లలో చిక్కుకుపోయిన యాత్రికులు సురక్షితంగా మంగళగిరిని చేరుకున్నారు. టీడీపీ నాయకులు శుక్రవారం సాయంత్రం యాత్రికుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. అబద్దయ్య మాట్లాడుతూ మంత్రి లోకేశ్ చొరవతో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన 11మంది క్షేమంగా ఇంటికి చేరుకున్నారని తెలిపారు. నేపాల్‌లో తెలుగు ప్రజలు చిక్కుకుపోయారని తెలిసిన వెంటనే మంత్రి లోకేశ్ వేగంగా స్పందించారన్నారు. అనంతపురం పర్యటనను సైతం రద్దు చేసుకుని, అమరావతి సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్‌తో సహాయక చర్యలను ప్రారంభించారని చెప్పారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుత్తికొండ ధనుంజయరావు, కందుల నాగార్జున, పడవల మహేష్ తదితరులు పాల్గొన్నారు.


సురక్షితంగా మంగళగిరి చేరుకున్న యాత్రికులను పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు


పెదనందిపాడులో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సీతారాం ఏచూరికి ఘన నివాళి

పెదనందిపాడు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.


● ఫిరంగిపురం: మండలంలోని పొనుగుపాడు, ఫిరంగిపురం గ్రామాల్లో సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో షేక్ మస్తాన్‌వలి, జిల్లా సభ్యులు లక్ష్మణరావు, కే.రాఘవయ్య, ఈ హరిబాబు, బీవీరావు, కే కోటేశ్వరరావు, వై నాగేశ్వరరావు, వై కృష్ణమూర్తి, బాబూరావు, కే వెంకటరావు పాల్గొన్నారు.

● తాడేపల్లి (వడ్డేశ్వరం): మండలంలోని వడ్డేశ్వరం పరిధిలోని జాతీయ రహదారి వద్ద ఉన్న కొరటాల బాపనయ్య భవన్‌లో అఖిలభారత సీపీఎం మాజీ కార్యదర్శి సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతిని ఆంధ్రప్రదేశ్ వ్యకాస, రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సీతారామ్ చిత్రపటానికి రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై కేశవరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు, ఏపీ వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.శివనాగరాణి, ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా, అధ్యక్ష, కార్యదర్శులు జొన్నా శివశంకర్, కె.అజయ్‌కుమార్, ఈమని అప్పారావు, డి.వెంకటరెడ్డి, కె.ఈశ్వర్‌రెడ్డి, కె.వెంకటేశ్వరరావు, బ్రహ్మయ్య, పి.కృష్ణ, అప్పలస్వామి, గాంధి పాల్గొన్నారు.

● దుగ్గిరాల: సీతారాం ఏచూరి చిత్రపటానికి దుగ్గిరాలలో జరిగిన కార్యక్రమంలో మండల సీపీఎం కార్యదర్శి జెట్టి బాలరాజు, ఎన్.యోగేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, వి.కృష్ణమూర్తి, రాధాకృష్ణ, మాణిక్యమ్మ తదితరులు నివాళులర్పించారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన సీతానగరంనకు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు చెన్నంశెట్టి వెంకట సత్యనారాయణ కుటుంబానికి శుక్రవారంప్రమాద బీమా చెక్కును అందజేశారు. జనసేన పార్టీ తరఫున ఐదు లక్షల చెక్కును జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాధితుని కుటుంబీకులకు వారి ఇంటివద్ద అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, ఎంటీఎంసీ అధ్యక్షుడు మునగపాటి వెంకటమారుతీరావు, అంబటి తిరుపతిరావు, సామల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సిబ్బంది లేకుండా ఖాళీగా ఉన్న సచివాలయం

ఖాళీగా సచివాలయం

ప్రత్తిపాడు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఒక్కరంటే ఒక్కరు కూడా లేకుండా సచివాలయాన్ని వదిలేసి వెళ్లిపోవడం సచివాలయ ఉద్యోగులకు పరిపాటిగా మారింది. ప్రత్తిపాడు మండల పరిధిలోని యనమదల సచివాలయంలో శుక్రవారం కనిపించిన దృశ్యమిది. సిబ్బంది ఎక్కడకు వెళ్లారని ప్రశ్నిస్తే అందరూ కూడా సర్వేకు వెళ్లారంటూ స్థానికులు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం దుర్మార్గం: కొల్లా

కాకుమాను, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జగన్ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం దుర్మార్గం అని సంగం డెయిరీ మాజీ చైర్మన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని ఓర్వలేక వైసీపీ శ్రేణులు, జగన్ అవాకులు, చెవాకులు పేలుతున్నాడన్నారు.

జిల్లాకు 1200 మెట్రిక్ టన్నుల యూరియా

● ఏడీఏ మోహన్‌రావు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాకు 1200 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు వచ్చినట్లు ఏడీఏ మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం గుంటూరు సమీపంలోని రెడ్డిపాలెం రైల్వే గూడ్స్ పాయింట్‌కు యూరియా నిల్వలు వచ్చినట్లు తెలియజేశారు. తాజాగా వచ్చిన 1200 మెట్రిక్ టన్నుల్లో 300 మెట్రిక్ టన్నులు ప్రయివేట్ డీలర్లకు, 900 మెట్రిక్ టన్నులు మార్క్‌ఫెడ్‌కు కేటాయించినట్లు తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సెప్టెంబరు చివరి నాటికి రైతులకు ఎంత యూరియా ఇవ్వాలో అంత యూరియాను ఇప్పటికే సరఫరా చేశామన్నారు.


జిల్లాకు వచ్చిన 1200 మెట్రిక్ టన్నుల యూరియాను దిగుమతి చేయిస్తున్న ఏడీఏ మోహన్‌రావు

ఏపీటీఎఫ్ నిరసన

ఫిరంగిపురం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం మండలంలో ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, యాప్‌లను, అసైన్‌మెంట్ బుక్‌లెట్ విధానాలను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని తహసీల్దార్ జే ప్రసాదరావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో టీ భాస్కర్, సయ్యద్ జహంగీర్, అరుణ్‌రావు, జక్కా వెంకటేశ్వరరావు, పేరయ్య, జాహిద్, పద్మజ పాల్గొన్నారు.

క్లుప్తంగా...

తుళ్లూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 15వ తేదీ నుండి 20 రోజుల పాటు గేదెలు, ఆవులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్టు తుళ్లూరు ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకు ఆలపాటి మురళీ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలానికి పదివేల టీకాలు కేటాయించామన్నారు.

● ప్రత్తిపాడు: మండలంలోని గొట్టిపాడులో పచ్చల సుబ్బారావు, పచ్చల రామసుబ్బారావుల జ్ఞాపకార్థం శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో వంద మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశామని వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని పచ్చల శ్రీనివాసరావు తెలిపారు.

● పెదనందిపాడు: స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సీపీఎం పార్టీ మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లోని పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.వెంకటసుబ్బారావు, జె.రామారావు, ఎన్.రాజేంద్ర, పి.భువనేశ్వరి, ఎం.లక్ష్మీ, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

● తాడికొండ: మండలంలోని లాం గ్రామంలోని డ్వాక్రా మహిళలు నెలకొల్పిన జూట్‌బ్యాగుల తయారీ కేంద్రాన్ని నేషనల్ లఫ్లీ హుడ్ మిషన్ సెంట్రర్ టీం సభ్యులు లక్ష్మీకాంత్ పరాసర్ పరిశీలించి, మహబూబా మహిళా సంఘంతో శుక్రవారం సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఏపీ సర్ప్‌టీం సభ్యులు వాల్మీకి, పీఎం శోభ, ప్రభావతి, కే.పద్మా, డీఆర్‌డీఏ డీపీఎం శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● వట్టిచెరుకూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్ 2047 సాకారం చేయటానికి శక్తివంచన లేకుండా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు కంకణబద్ధులుగా ఉన్నామని, ఐతే ఇంటింటికి తిరిగే బాధ్యతలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని పరిమితం చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఇన్‌చార్జ్ ఎంపీడీవో జ్యోతికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

● వట్టిచెరుకూరు: జిల్లా ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మండలంలోని లేమల్లెపాడు ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయుడు పసుపులేటి శ్రీధర్ దంపతులను శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాతూరి శివ పార్వతి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పాతూరి కృష్ణారావు, హెచ్‌ఎం కే శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

● కాకుమాను: మండల పరిధిలోని కొండపాటూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఏ శ్రీలక్ష్మీ, పి శ్రీలక్ష్మీ, మైథిలి ముగ్గురు విద్యార్థులు నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల ఉపాధ్యాయులు ఇశ్రాంత కుమారి, విశ్రాంత ఉపాధ్యాయిని జవహర్‌రాణి తెలిపారు. బోయపాలెంలోని డైట్ కళాశాలలో జరిగిన కళాఉత్సవ్ 2025లో శుక్రవారం నృత్య ప్రదర్శన చేశారు.

● తాడేపల్లి టౌన్: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎల్ఈ)కు విజయవాడకు చెందిన అను ఫార్మ ఎండీ పెదసింగి కృష్ణ, రాజ్యలక్ష్మి దంపతులు సుమారు రూ.15వేల విలువచేసే రెండు ఐరన్ బీరువాలను శుక్రవారం పాఠశాలకు బహూకరించినట్టు పాఠశాల హెచ్‌ఎం బట్టి సుధాకర్ తెలిపారు.

● దుగ్గిరాల: మండలంలోని ఈమని గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (పీపీఎస్)కు గ్రామానికి చెందిన సీహెచ్ సత్యనారాయణ పాఠశాలకు అవసరమైన, మైక్‌సెట్‌ను అందించారు.

● పెదనందిపాడు: కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో మాజీ ఎంపీ, ఎమ్మెల్యే కొల్లా వెంకయ్య 27వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివాహాల్లో, మత వేడుకల్లో మితిమీరిన ఖర్చులు అవసరమా అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు 17న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లున్నూ గుంటూరు జిల్లా ముంగళరి మండలం, నూతక్కి గ్రామ కాపురస్తుడు తాడికొండ శేషయ్య గారి ద్వితీయ కుమారుడున్నూ అయిన తాడికొండ పరంధామయ్య గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా క్లయింటు తండ్రి గారైన తాడికొండ శేషయ్య గారు గత రెండు సంవత్సరములుగా అనారోగ్యముతో బాధపడుచూ నా క్లయింటు కుటుంబ సభ్యులచే సేవలు పొందుతున్నారు. గత నాలుగు నెలలుగా వారి మానసిక పరిస్థితి సరిగా లేక విజయవాడ సందలి బెస్ట్ హాస్పటల్ నందు చికిత్స పొందుచూ వైద్యుల సలహా మేరకు మందులు వాడుచున్నప్పటికీ వారి మానసిక పరిస్థితి కుదుటపడలేదు. సదరు తాడికొండ శేషయ్య గారి మానసిక పరిస్థితి సరిగా లేకపోవుటను అదనుగా చేసుకొని నా క్లయింటు అన్న గారి కుటుంబ సభ్యులు నా క్లయింటు సాగులో వున్న ఆర్.యస్.నెం. 421 సందలి య.1-01సెంట్లు ఆస్తిని కాజేయవలెనని దురుద్దేశ్యముతో, దుర్బుద్ధితో తాడికొండ శేషయ్య గారితో బలవంతముగా ఖాళీ స్టాంపు పేపర్లు మరియు తెల్ల కాగితాలపై వేలిముద్రలు వేయించుకొనినారని నా క్లయింటు తండ్రి గారి వలన తెలియవచ్చినది. కావున నా క్లయింటు తండ్రి గారి మానసిక పరిస్థితి సరిగా లేని సమయములో వారి పెద్ద కోడలు మరియు ఆమె కుమారుడు బలవంతముగా శేషయ్య గారి వేలిముద్రలు పొందినారని వారు ఇతరుల పేరుతో స్టాంపు పేపరు కొనుగోలు చేసి వేలి ముద్రలు వేయించి నా క్లయింటునకు నష్టము కలిగించుటకు గాను పై తెలిపిన ఆస్తిని అన్యాక్రాంతము చేయవలెనని చేసెడి ప్రయత్నములు చెల్లవని పై ఆస్తిపై సృష్టించిన దస్తావేజులు ఏవియున్నా చెల్లవని, అందులకు బాధ్యులు అయిన వారిపై చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు

కోట రామకృష్ణ, కె.యల్.నారాయణ, న్యాయవాదులు,
డోరు నెం. 14-20-26, గాంధీనగర్, విజయవాడ-8.
✆ 94403 31239

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

సాలిపేటలోని రేషన్‌షాపు సీజ్

తెనాలి క్రైం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) :పట్టణంలోని సాలిపేట 39వ నెంబరు రేషన్ షాపును సీజ్ చేసినట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ శుక్రవారం వెల్లడించారు. ఈ షాపు డీలర్ హనుమంతరావు సమయపాలన పాటించకుండా కార్డుదారులకు అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు అందడంతో పాటు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సమయంలో నోస్టాక్ బోర్డు వ్రేలాడుతుంది. గతంలో డీలర్ల సమావేశాలలో అనేక సార్లు హెచ్చరికలు చేసినా పనితీరు మార్చుకోకపోవడంతో షాపును పరిశీలించిన పిదప అవకతవకలకు పాల్పడటంతో షాపును సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

రైల్వే పట్టాలు దాటుతూ వ్యక్తి మృతి

తెనాలి క్రైం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు జీఆర్‌పి ఎస్‌ఐ వెంకటాద్రి శుక్రవారం తెలిపారు. రైల్వేస్టేషన్ దక్షిణ క్యాబిన్ సమీపంలో బ్రిడ్జి కింది సాయంత్రం 5 గంటల సమయంలో పట్టాలు దాటుతూ 55-60 సంవత్సరాల వయసుగల వ్యక్తి పడిపోయి మృతిచెంది ఉండగా గుర్తించామని, ఎలాంటి సమాచారం లభించక మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

శరీర, అవయవదానం..

తెనాలి అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి కొత్తపల్లి హరిబాబు(73) శుక్రవారం గుంటూరులో మృతిచెందారు. ఆయన కోరిక మేరకు నేత్రాలు, అవయవాలను దానం చేశారు. ఆయన సతీమణి అపర్ణరాణి, కుమార్తె దీప్తి, అమ్మ ఐ ఆర్గాన్ బాడీ డొనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ ద్వారా హరిబాబు భౌతికకాయాన్ని కాటూరి మెడికల్ కళాశాలకు అందజేశారు.

సంక్షిప్తం...

● తెనాలి అర్బన్: ప్రతిభగల పేద విద్యార్థి జి.నరసింహస్వామికి రూ.11వేలు ఆర్థికసాయం అందజేశారు. స్థానిక శివాజీచౌక్‌లో కాళీమాత ఆలయకమిటీ చైర్మన్ గుమ్మడి రమేష్ ఫిజియోథెరపి చదువుతున్న విద్యార్థికి సాయం అందించారు.

● పట్టణంలోని 17వ వార్డులో ఓ వ్యక్తికి డెంగీ జ్వరం కలకలం రేపింది. జ్వరంతో ఉన్న అబ్దుల్ అనే వ్యక్తికి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో రక్త పరీక్ష చేశారు. డెంగీ లక్షణాలు బయటపడటంతో అతనికి చికిత్స అందిస్తున్నారు. మున్సిపల్ అధికారులు వార్డులో పారిశుధ్య చర్యలు చేపట్టారు.

● పట్టణంలోని పూలే కాలనీలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేశారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మువ్వా యేసుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షించారు.

● పొన్నూరుటౌన్: మండలంలోని దొప్పలపూడి, మునిపల్లె, నిడుబ్రోలు పీఏసీఎస్‌ల త్రీమెన్ కమిటీలను నియమిస్తూ సహకార శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దొప్పలపూడి సొసైటీ అధ్యక్షుడిగా దొప్పలపూడి సాంబశివరావు, సభ్యులుగా ముద్దుపప్పు శ్రీనివాసరావు, గొల్ల యానాదిరావు, నిడుబ్రోలు సొసైటీ అధ్యక్షుడిగా నల్లమోతు రాధాకృష్ణప్రసాద్, సభ్యులుగా వడ్రాణం వెంకటసుబ్బారావు, కత్తుల శివనాగమల్లేశ్వరి, మునిపల్లె సొసైటీ అధ్యక్షుడిగా గూడూరు శేషగిరిరావు, సభ్యులుగా సుధావసంత్, శివనాగేంద్రప్రసాద్ నియమితులయ్యారు. శుక్రవారం నియామకపత్రాలు అందుకున్నారు.

● చేబ్రోలు: కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఆశావర్కర్ సులోచన చేబ్రోలులో మృతిచెందింది. డీఎంహెచ్‌వో అన్నపూర్ణ, వైద్యాధికారులు, ఆఫీస్ సిబ్బంది, దండా లక్ష్మీనారాయణ, జి. రమణ నివాళులర్పించారు.

● తెనాలి అర్బన్: కళాకారులు తమ జీవితమంతా రంగస్థలానికి అంకితం చేశారని ప్రజానాట్య మండలి కార్యదర్శి దేవరపల్లి నీలాంబరం తెలిపారు. గాంధీనగర్‌లోని ఇస్కఫ్ కార్యాలయంలో జరుగుతున్న కళాకారుల సంస్మరణ సభల్లో బొల్లిముంత కృష్ణ, గోపీకృష్ణ, నాగమణి, బాలస్వామిలు ఎంజే మోహనరావు, జంగాల సీతారామయ్యలకు నివాళులర్పించారు.



ఎరువులు పంపిణీ డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబు తదితరులు

ప్రతి రైతుకు సమృద్ధిగా ఎరువులు

● డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రతి రైతుకు సమయానికి సమృద్ధిగా ఎరువులు అందజేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని డీసీఎంఎస్ చైర్మన్ వడ్రానం హరిబాబు అన్నారు. మండలంలోని వడ్డిముక్కలలో శుక్రవారం డీసీఎంఎస్ చైర్మన్ రైతులకు ఎరువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు నష్టపోకుండా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే డీఏపీ, యూరియా, కాంప్లెక్స్ ఎరువులను మార్క్‌ఫెడ్, ఇఫ్కో, కోరమండల్ సంస్థల ద్వారా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసి డీసీఎంఎస్ సంస్థల ద్వారా అధిక మొత్తంలో నిల్వలు చేసినట్లు చెప్పారు. రైతులకు సబ్సిడీ ధరపై ఎమ్మార్పీ రేట్లకు ఎరువులు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. వైసిపి బ్లూ మీడియా ఫేక్ ప్రచారాలు రైతుల నమ్మవద్దని సూచించారు. ప్రతి రైతుకు సమృద్ధిగా ఎరువులు అందించేలా ఎరువుల నిల్వలను సేకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు వడ్రాణం హరినాథ్, పతేళ్ల శ్రీనివాసరావు, తోట రాధాకృష్ణమూర్తి, పి.మల్లికార్జున, బిజెపి మండల అధ్యక్షుడు వడ్రాణం ఉదయ్, జనసేన నాయకులు సంగమేశ్వరరావు, వడ్రాణం వెంకటసుబ్బారావు, షేక్ సుభాని, శీలం అశోక్ పాల్గొన్నారు.

పోలీసుల పర్యవేక్షణలో యూరియా పంపిణీ

చేబ్రోలు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలంలోని శేకూరు ఆర్ఎస్‌కే వద్ద శుక్రవారం ఉదయం యూరియా బస్తాలు రావడంతో రైతులు బారులుతీరారు. రైతులు బారులు తీరారు. రైతులను ఆపలేక ఆర్ఎస్‌కే సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఒక్కో రైతుకు ఒక్క యూరియా బస్తా చొప్పున ఇప్పించారు. రెండు మూడు ఎకరాలు ఉన్న రైతులు ఇప్పటివరకు ఒక్కసారి కూడా యూరియా వేయలేదని, ఇలా ఉంటే తమ పంటపాడైపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అవసరమైన యూరియా ఇప్పించాలని కోరుతున్నారు.



చేబ్రోలు: శేకూరులో బారులు తీరిన రైతులు



పొన్నూరు: నిరసన తెలుపుతున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ఎంఎం ఖుద్దూస్ డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర అలసత్వ వహిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో టీచర్స్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి.శివరామకృష్ణ, టి.బాలకృష్ణ, ఏ శ్రీనివాసరావు, జె.శ్రీను, అబ్దుల్ హబీబ్, సిహెచ్ వెంకటేశ్వర్లు, బి.శివకుమారి, ఉమా, పద్మావతి, కాకుమాను మండలకార్యదర్శి ఆదినారాయణ, సీతారామాంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ విఫలం

కొల్లిపర, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు టి. ఏసుబాబు అన్నారు. శుక్రవారం ఆర్థిక, ఇతర డిమాండ్స్ నెరవేర్చాలని కొరుతూ కొల్లిపర తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రాజేష్‌కు ఏపీటీఎఫ్ సంఘ సభ్యులు తమ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సంఘ సభ్యులు ఏ. గోపి, వై. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశించారు. మండలంలోని మామిళ్ళపల్లిలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది పనితీరు, వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జ్వరాలు, వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులను ఆరోగ్య ఉపకేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

రైతులకు సకాలంలో ఎరువులు, పురుగు మందులు అందించాలని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని మామిళ్ళపల్లిలో శుక్రవారం నూతనంగా నిర్మించిన మన గ్రోమోర్ నూతన ఎరువులు దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రోమోర్ దుకాణంలో రైతులకు అందించే ఎరువులు పురుగుమందులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఉత్పత్తును అందించేలా గ్రోమోర్ నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ వీ రామకోటేశ్వరి, ఏవో ఆర్ వెంకటేశ్వరరావు, వ్యవసాయశాఖ సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వర్సిటీ డీఈఈ సుబ్బారావుకు ఘన సన్మానం

ఏఎన్‌యూ, సెప్టెంబర్ 12(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరిన కంకణాల సుబ్బారావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయికి ఎదగటం ఆయన క్రమశిక్షణకు నిదర్శనమని ఏఎన్‌యూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లత అన్నారు. ఏఎన్‌యూ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో విశిష్ట సేవా పురస్కారం అందుకున్న డీఈఈ సుబ్బారావును అభినందించారు. అనంతరం సుబ్బారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వికాస ఉపాధ్యక్షుడు దాసరివిజయ్ ప్రకాష్, కార్యవర్గసభ్యుడు శశిధర్, డి.దుర్గాప్రసాద్, జి.ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

లౌకిక విలువల కోసం పోరాడిన ఏచూరి

పెదకాకాని, సెప్టెంబర్ 12(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో లౌకిక విలువల కోసం పోరాడిన నేత సీతారాం ఏచూరి అని సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. శుక్రవారం పెదకాకాని పార్టీ కార్యాలయంలో సీతారాం వర్థంతి సభ నిర్వహించారు.

వేజండ్ల పీఏసీఎస్ అధ్యక్షుడిగా షేక్ రియాజ్

చేబ్రోలు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేజండ్ల పీఏసీఎస్ అధ్యక్షునిగా షేక్ రియాజ్ అలీ నియమితులైనారు. సభ్యులుగా చందు శ్రీరాములు, తోట మణికంఠను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. వారికి టీడీపీ మండల అధ్యక్షుడు రామరాజు, నాయకులు శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

ఆధ్యాత్మిక చింతనతోనే పరిపూర్ణ ఆరోగ్యం

చేబ్రోలు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనే నిజమైన ఆనందం అని వారణాసి ఆర్యవైశ్య కుల గురువులు శ్రీ వామనాశ్రమ మహాస్వామి అన్నారు. 27వ చాతుర్మాస దీక్షలు పూర్తి చేసుకున్న ఆయన శుక్రవారం చేబ్రోలులోని సాయిబాబా మందిరంలో ప్రవచనం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన చేబ్రోలులోని పురాతన ఆలయాలను సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం సంపాదనే ధ్యేయంగా సుదూర ప్రాంతాలకు వెళ్ళి కుటుంబ సభ్యులతో సంతోషం లేని జీవితం గడుపుతున్నామన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికతపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు రంగనాథస్వామి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలి అర్బన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలో రెండో శనివారం విద్యుత్ లైన్ల మరమ్మతులు జరుగుతాయని ట్రాన్స్‌కో డీఈ బి.అశోక్‌కుమార్ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు పట్టణం, రూరల్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

● పొన్నూరుటౌన్: పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీ, ఇటికంపాడు రోడ్‌లో, మండలంలోని బ్రాహ్మణకోడూరు, మునిపల్లె, పచ్చలతాడిపర్రు, కట్టెంపూడి, గోళ్లమూడిపాడు, జూపూడి, చింతలపూడి గ్రామాల్లో ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 2వరకు విద్యుత్‌కోత ఉన్నట్లు అధికారులు తెలిపారు.

● కొల్లిపర:మండల గ్రామాల్లో శనివారం విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు సబ్‌ఇంజనీర్ సత్యన్నారాయణ తెలిపారు. ఉదయం 9నుంచి ఒంటి గంటవరకు విద్యుత్ ఉండదన్నారు.

ఘన వ్యర్థాల వర్గీకరణపై శిక్షణ

చేబ్రోలు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): చేబ్రోలులో కమ్యూనిటీ రీసోర్స్‌పర్సన్స్‌లకు పీఎస్ కె.శ్రీనివాసరావు సమన్వయంతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పంచాయతీ వనరుల కోఆర్డినేటర్ అనురాధ శిక్షకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో టి.ఊహారాణి, డిప్యూటీ ఎంపీడీవో రవిశంకర్, పీఎస్‌లు పాల్గొన్నారు.

మూడు సొసైటీలకు చైర్మన్, సభ్యుల నియామకం

పెదకాకాని, సెప్టెంబర్ 12(ఆంధ్రజ్యోతి): పెదకాకాని మండలంలోని మూడు సొసైటీలకు చైర్మన్, సభ్యుల నియామకనికి సంబంధించి ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. పెదకాకాని పీఏసీఎస్ చైర్మన్‌గా మాకిరెడ్డి జయరామిరెడ్డి, సభ్యులుగా తోట నారయ్య, తోట వెంకటరమణ, ఉప్పలపాడు పీఏసీఎస్ చైర్మన్‌గా మైల సుబ్బారావు, సభ్యులుగా గరికపాటి కుమారస్వామి, పల్లంపాటి గోపాలకృష్ణ, కొప్పురావూరు పీఏసీఎస్ చైర్మన్‌గా వి.రామారావు, సభ్యులుగా అలా శ్రీనివాసరావు, విన్నకోట ప్రసాద్‌లను నియమించారు.

మురుగునీటి శుద్ధి ప్లాంటు పనులు పూర్తి చేయాలి

● కమిషనర్ శ్రీకాంత్



ప్లాంటు వద్ద సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మురుగునీటి శుద్ధి ప్లాంటు పనులను వెంటనే పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ చెప్పారు. 11వ వార్డులో 10 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మురుగునీటిని శుద్ధి చేసే ప్లాంట్ పనులను శుక్రవారం పరిశీలించారు. ప్లాంటులో ఇప్పటి వరకు అయిన పనులు, ఇంకా చేయాల్సిన పనులను సమీక్షించారు. నాలుగో వార్డులో నిర్మించిన రోడ్డును పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులు దూరంగా ఉంటాయని సహాయమలేరియా అధికారి ప్రభాకరరెడ్డి చెప్పారు. చినరావూరుతోటలో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. వైద్య ఆరోగ్యసిబ్బంది ప్రధానవీదుల్లో ర్యాలీ చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. బాలచంద్రమౌళి, ఉమాకాంత్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలలో తెనాలి విద్యార్థులకు పతకాలు

జాతీయస్థాయి సమురాయి జపాన్ కరాటే, సిలంబం టోర్నమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు పలు పతకాలు సాధించారు. ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరులోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో 7వ జాతీయస్థాయి టోర్నమెంట్ నిర్వహించారు. స్థానిక హరిహంసిక డాన్స్ అండ్ తైక్వాండో ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న 15మంది స్వర్ణ పతకాలు, ఐదుగురు రజత పతకాలు, ఐదుగురు కాంస్య పతకాలు సాధించినట్లు కోచ్ ఎం.చిన్న తెలిపారు.

వీవీఐటీయూలో కృత్రిమమేథ, లాంగ్వేజ్ మోడల్స్‌పై సదస్సు

పెదకాకాని, సెప్టెంబర్ 12(ఆంధ్రజ్యోతి): వీవీఐటీయూలో ఏసీఎం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కృత్రిమ మేథస్సు ప్రధాన సూత్రాలు, పద్ధతులు, లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్‌పై సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా అమెరికాకు చెందిన కృత్రిమ మేథ, న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ నిపుణుడు, ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, సీఈవో పాల్‌సాల్మన్స్ మాట్లాడుతూ భవిష్యతిలో ఏఐ, లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లు విప్లవాత్మక మార్పులు తెస్తాయన్నారు. మానవ భాషను అర్థం చేసుకోవడానికి, ఉత్పత్తి చేయడానికి, ప్రాసెస్ చేయడానికి లార్జ్ లాంగ్వేజ్ మోడల్ వంటి శక్తివంతమైన అప్లికేషన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జున రెడ్డి, సీఎస్ఎం విభాగాధిపతి డాక్టర్ కె.సురేష్, సీఏఐ విభాగాధిపతి డాక్టర్ పి.సుధాకర్, ప్రోగ్రామ్ సంధానకర్త డాక్టర్ బి.సాయిజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి స్కూల్లో డ్రాయింగ్ రోబో ప్రదర్శన




ఎంఈవోకు జ్ఞాపిక బహూకరిస్తున్న ప్రిన్సిపాల్ జేమ్స్‌మోర్లే

తెనాలి అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మాంటిస్సోరి స్కూల్‌లో డ్రాయింగ్ రోబో ప్రదర్శన నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు రోబోను రూపొందించి కంప్యూటర్ కమాండ్‌తో పలు చిత్రాలను గీయించారు. ఎంఈవో లక్ష్మీనారాయణ ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ జేమ్స్ మోర్లే మాట్లాడుతూ, చిన్న వయసులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం అభినందనీయమన్నారు. నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాలు ఉన్న విద్యార్థులే ఉపాధి అవకాశాలు అందుకుంటున్నారన్నారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా ఎరువులను అందించాలి

● భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి కొండబాబు



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు

కొల్లిపర, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా ఎరువులను అందించాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి కొండబాబు అన్నారు. శుక్రవారం కొల్లిపర తహసీల్దార్ కార్యాలయం అవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎరువులు అందక బ్లాక్‌మార్కెట్‌లో కొనాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కార్యవర్గ సభ్యుడు వంగా సాంబిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొండా కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియా సక్రమంగా అందక అధిక ధర పెట్టి బ్లాక్‌మార్కెట్‌లో కొనాల్సివస్తోందన్నారు. అనంతరం తహసీల్దార్ సిద్ధార్థకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులను తలపిస్తున్న పంటపొలాలు

చేబ్రోలు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేబ్రోలు మండలంలోని శలపాడులో సుమారు 100 ఎకరాలకు పైగా పంట పొలాలు నీటమునిగాయి. జహంగీర్ వంతెన వద్ద మట్టి కోతకు గురై పంటపొలాలు మునిగిపోయాయి. ఈ ఎడాది మూడోసారి నాటుకున్న పంట కూడా నీట మునిగిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ఎకరానికి సుమారు రూ.30వేల వరకు నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొన్నారు.



నీట మునిగిన పంటపొలాలు

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు /హామీదారుల వివరాలు: 1) చిక్కం శ్రీనివాసరావు, తండ్రి : కోటేశ్వరరావు, డి.నెం. 26-47-423, నల్లకుంట మెయిన్ రోడ్డు, నల్లపాడు రోడ్డు, గుంటూరు-522004. **2)** చిక్కం చిన్నమ్మ, భర్త: శ్రీనివాసరావు, డి.నెం. 26-47-423, నల్లకుంట మెయిన్ రోడ్డు, నల్లపాడు రోడ్డు, గుంటూరు -522004. **3)** పడిగి చరణ్ తేజ, తండ్రి: నాగరాజు, డి.నెం. 3-24, నారాకోడూరు కారి దగ్గర, జి.డి. ఆయిల్ ఫ్యాక్టరీ, నారాకోడూరు, తెనాలి (పి), గుంటూరు జిల్లా.

సర్/మేడమ్,

విషయం:- 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు **ఋణగ్రహీతలు : శ్రీమతి చిక్కం చిన్నమ్మ** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: రుణ ఒప్పందం నెం. GNTR4TF2103240007

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT, చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది తేది 30-11-2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ తేది 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని రిజిస్టర్డ్ **కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు జోనల్ ఆఫీస్ చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లి., జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచి ఆఫీస్ : గుంటూరు -2 (ఇక నుంచి కంపెనీగా/రుణదాతగా పిలవబడేది).**

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షను 13(2) క్రింద **తేది. 24.01.2023న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో** పేర్కొన్న **తేది. 24.01.2023 నాటికి బకాయి మొత్తం రూ. 30,67,676/- (అక్షరాల ముప్పై లక్షల అరవై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4)క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది. 19.05.2023న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షను 14 క్రింద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ద్వారా **తేది. 30-04-2024న భౌతిక స్వాధీనం** కూడా చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా. ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు అయిన ఇటీవల వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఋణగ్రహీత శ్రీమతి చిక్కం చిన్నమ్మ గారికి చెందిన షెడ్యూల్ ఆస్తుల వివరాలు
డాక్యుమెంట్ నెం. 2175/2012, నల్లపాడు - ఎస్.ఆర్.ఓ.

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్, నల్లపాడు గ్రామం, డి.నెం. 152/1 వద్ద 155 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఆస్తికి పడమర వైపున 77.7 చ॥గ॥లు లేదా 64.96 చ॥మీటర్ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మరియు అందలి గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ మరియు ఏసిసి షీట్ సెకండ్ ఫ్లోర్ బిల్డింగ్. దానికి చెందిన డోర్ నెం. 26-47-254 మరియు అసెస్ నెం. 1021120129. **హద్దులు : తూర్పు :** చిక్కం రాఘవయ్య గారి ఆస్తి – 25.6 అ॥, **దక్షిణం :** రోడ్డు – 27.6 అ॥, **పడమర :** బబ్బూరి రామయ్య తదితరుల ఆస్తి – 25.6 అ॥, **ఉత్తరం :** బత్తుల అంకమ్మరావు గారి ఆస్తి – 27.6 అ॥. పై సరిహద్దుల మధ్య 77.7 చ॥గ॥లు లేదా 64.96 చ॥మీటర్ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మరియు అందలి గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ మరియు ఏసిసి షీట్ సెకండ్ ఫ్లోర్ బిల్డింగ్ దానికి చెందిన డోర్ నెం. 26-47-254 మరియు అసెస్ నెం. 1021120129 మాత్రమే (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 4421/2020, నల్లపాడు ఎస్.ఆర్.ఓ.)

ప్రదేశం : గుంటూరు
తేది : 11-09-2025

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1) ఉపేంద్ర శోభనాద్రి చిలకమర్రి, తండ్రి : చంద్రశేఖర్ చిలకమర్రి, డి.నెం. 8-21-4, ఫ్లాట్ నెం. 501, కొడాలి రెసిడెన్సీ, సీతారాంనగర్, 3వ లైన్, కొత్తపేట, గుంటూరు – 522001. **2)** ఉమాదేవి వైలాడ, భర్త : ఉపేంద్ర శోభనాద్రి చిలకమర్రి, డి.నెం. 8-21-4, ఫ్లాట్ నెం. 501, కొడాలి రెసిడెన్సీ, సీతారాంనగర్, 3వ లైన్, కొత్తపేట, గుంటూరు. **3)** వీర వెంకట సత్యనారాయణ వైలాడ, తండ్రి : సత్యారావు వైలాడ, ఫ్లాట్ నెం. 204, ఆర్ఆర్ క్యాస్టిల్, సీతారాంనగర్, 1వ లైన్, కొత్తపేట, గుంటూరు.

సర్/మేడమ్,

విషయం:- 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు **ఋణగ్రహీతలు : ఉమాదేవి వైలాడ @ అలియాస్ చిలకమర్రి ఉమాదేవి** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: రుణ ఒప్పందం నెం. GUNBRTF1806070003

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT, చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది తేది 30-11-2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ తేది 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని రిజిస్టర్డ్ **కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు జోనల్ ఆఫీస్ చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లి., జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచి ఆఫీస్ : గుంటూరు -1 (ఇక నుంచి కంపెనీగా/ రుణదాతగా పిలవబడేది).**

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షను 13(2) క్రింద **తేది. 24.03.2023న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో** పేర్కొన్న **తేది. 24.03.2023 నాటికి బకాయి మొత్తం రూ. 81,58,366/- (అక్షరాల ఎనభై ఒక్క లక్ష యాభై ఎనిమిది వేల మూడు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)** తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది. 08.11.2023న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షను 14 క్రింద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ద్వారా **తేది. 22-07-2025న భౌతిక స్వాధీనం** కూడా చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా. ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు అయిన ఇటీవల వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఋణగ్రహీత శ్రీమతి ఉమాదేవి వైలాడ @ అలియాస్ చిలకమర్రి ఉమాదేవి గారికి చెందిన షెడ్యూల్ ఆస్తుల వివరాలు:

ఐటమ్ నెం. 1 : కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం సబ్ డిస్ట్రిక్ట్, గన్నవరం మండలం, గన్నవరం పంచాయితీ ఏరియా, గన్నవరం గ్రామం, ఆర్.ఎస్.నెం. 271 వద్ద విజిటీయం ఉడా, ఎల్.పి. నెం. 24/2014/విజెఎ కి చెందిన ఎకరా 1.07 సెంట్లు లేదా 5178.8 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఆస్తి నందు ప్లాట్ నెం. 64కి చెందిన 250 చ॥గ॥లు లేదా 209.02 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **హద్దులు : (డోర్ నెం. 17-10) : తూర్పు :** ప్లాన్ ప్రకారం 40 అ॥ వెడల్పు రోడ్డు – 45.0 అ॥, **దక్షిణం :** ప్లాన్ ప్రకారం 40 అ॥ వెడల్పు రోడ్డు – 50.0 అ॥, **పడమర :** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 77కి చెందిన స్థలము – 45.0 అ॥, **ఉత్తరం :** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 65కి చెందిన స్థలము – 50.0 అ॥. పై సరిహద్దుల మధ్య ప్లాట్ నెం. 64కి చెందిన 250 చ॥గ॥లు లేదా 209.02 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 5791/2015, గన్నవరం ఎస్.ఆర్.ఓ.)

ఐటమ్ నెం. 2 : కృష్ణా జిల్లా, మైలవరం సబ్ డిస్ట్రిక్ట్, జి. కొండూరు మండలం, వెంకటాపురం గ్రామ పంచాయితీ ఏరియా, వెంకటాపురం గ్రామం, ఆర్.ఎస్.నెం. 170 మరియు 173 వద్ద ఎకరా 3.00 చ॥గ॥ భూమిని ప్లాట్స్ గా మార్చగా దానికి 'ఓక్ ట్రీ గార్డెన్' అనే పేరుతో గాగల ఆస్తి నందు ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 23 వద్ద 300 చ॥గ॥లు, ప్లాట్ నెం. 24 వద్ద 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 25 వద్ద 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 26 వద్ద 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 27 (పార్ట్) వద్ద 100 చ॥గ॥లు, ప్లాట్ నెం. 30 (పార్ట్) వద్ద 100 చ॥గ॥లు, ప్లాట్ నెం. 31 వద్ద 150 చ॥గ॥లు, ప్లాట్ నెం. 32 వద్ద 150 చ॥గ॥లు ప్లాట్ నెం. 33 వద్ద 150 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం. 34వద్ద 300 చ॥గ॥లు మొత్తం అన్ని ప్లాట్స్‌ని కలిపి ఒకే ప్లాట్‌గా మార్చగా దాని విస్తీర్ణం 1700 చ॥గ॥లు లేదా 1421.421 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పు రోడ్డు – 170.0 అ॥, **దక్షిణం :** 40 అ॥ వెడల్పు రోడ్డు – 90.0 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పు రోడ్డు – 170.0 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 27 (పార్ట్) మరియు 30 (పార్ట్) స్థలము – 90.0 అ॥. పై సరిహద్దుల మధ్య 1700 చ॥గ॥లు లేదా 1421.421 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 6674/2016, గుణదల ఎస్.ఆర్.ఓ.)

ఐటమ్ నెం. 3 : కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం సబ్ డిస్ట్రిక్ట్, గన్నవరం మండలం, గన్నవరం పంచాయితీ ఏరియా, పురుషోత్తపట్నం గ్రామం, ఆర్.ఎస్.నెం. 329 వద్ద ఎల్.పి. నెం. 87/2015/విజెఎ, ఫైల్ నెం. సి2-1064/2014 కి చెందిన ప్లాట్ నెం. 50 నందు 221 చ॥గ॥లు లేదా 184.78 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 54కి చెందిన స్థలము – 35.7 అ॥, **దక్షిణం :** ఆర్.ఎస్.నెం. 328/3కి చెందిన ఆస్తి – 60.2 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పు రోడ్డు – 30.7 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 49కి చెందిన స్థలము – 60.0 అ॥. పై సరిహద్దుల మధ్య ప్లాట్ నెం. 50కి చెందిన 221 చ॥గ॥లు లేదా 184.78 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 10124/2016, గుంటూరు ఎస్.ఆర్.ఓ.)

ఐటమ్ నెం. 4 : కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం సబ్ డిస్ట్రిక్ట్, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ ఏరియా, పురుషోత్తపట్నం గ్రామం, ఆర్.ఎస్.నెం. 329 వద్ద ఎల్.పి. నెం. 87/2015/విజెఎ, ఫైల్ నెం. సి2-1064/2014 కి చెందిన ప్లాట్ నెం. 51 నందు 909 చ॥గ॥లు లేదా 760.04 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము – 107.1 అ॥, **దక్షిణం :** ఆర్.ఎస్.నెం. 328/3కి చెందిన ఆస్తి – 79.2 అ॥, **పడమర :** కొప్పురావూరి నవీన్ కుమార్ గారి ఆస్తి – 100.6 అ॥, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు రోడ్డు – 78.2 అ॥, పై సరిహద్దుల మధ్య ప్లాట్ నెం. 51కి చెందిన 909 చ॥గ॥లు లేదా 760.04 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 10124/2016, గుంటూరు ఎస్.ఆర్.ఓ.)

ఐటమ్ నెం. 5 : కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం సబ్ డిస్ట్రిక్ట్, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ ఏరియా, పురుషోత్తపట్నం గ్రామం, ఆర్.ఎస్.నెం. 329 వద్ద ఎల్.పి. నెం. 87/2015/విజెఎ, ఫైల్ నెం. సి2-1064/2014 కి చెందిన ప్లాట్ నెం. 49 నందు 227 చ॥గ॥లు లేదా 189.80 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 53కి చెందిన స్థలము – 34 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 50కి చెందిన స్థలము – 60 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పు రోడ్డు – 34 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 48కి చెందిన స్థలము – 60 అ॥, పై సరిహద్దుల మధ్య ప్లాట్ నెం. 49కి చెందిన 227 చ॥గ॥లు లేదా 189.80 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 10124/2016, గుంటూరు ఎస్.ఆర్.ఓ.)

ఐటమ్ నెం. 6 : కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం సబ్ డిస్ట్రిక్ట్, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ ఏరియా, పురుషోత్తపట్నం గ్రామం, ఆర్.ఎస్.నెం. 329 వద్ద ఎల్.పి. నెం. 87/2015/విజెఎ, ఫైల్ నెం. సి2-1064/2014 కి కి చెందిన ప్లాట్ నెం. 54 నందు 254 చ॥గ॥లు లేదా 212.37 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పు రోడ్డు – 40.7 అ॥, **దక్షిణం :** ఆర్.ఎస్.నెం. 328/3కి చెందిన ఆస్తి – 60.2 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 50కి చెందిన స్థలము – 35.7 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 53కి చెందిన స్థలము – 60 అ॥, పై సరిహద్దుల మధ్య ప్లాట్ నెం. 54కి చెందిన 254 చ॥గ॥లు లేదా 212.37 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 10277/2016, గుంటూరు ఎస్.ఆర్.ఓ.)

ప్రదేశం : గుంటూరు
తేది : 11-09-2025

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్